### "గ్రేట్ వర్క్"... ఏపీ ప్రభుత్వంపై

# బిల్ గేట్స్ ప్రశంసలు

అమరావతి: గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్ ను సీఎం చంద్రబాబుతో కలిసి సందర్శించారు. ఆర్టీజీఎస్ సెంటర్‌లో ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సాప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం వంటి అంశాల గురించి బిల్ గేట్స్ కు చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా బిల్ గేట్స్ మాట్లాడుతూ... డేటా లేక్ ద్వారా అన్ని శాఖలను అనుసంధానం చేయడం, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడం చాలా బాగుందని ప్రశంసించారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ సమాచారం సేకరించి వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్న తీరు, కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్‌డీపీ పెరుగుదలను అంచనా వేస్తున్న విధానం కూడా గేట్స్‌ను ఆకట్టుకున్నాయి. ఆర్టీజీఎస్ లోని డిస్ ప్లే వాల్స్ పై ప్రెజెంటేషన్లను ఆయన పరిశీలించారు. ప్రాపర్టీ రికార్డుల భద్రత కోసం బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి విధానాలు అమలు చేస్తున్న తీరును గేట్స్ ప్రశంసించారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు సేకరించి ప్రజలకు సలహాలు ఇస్తున్న విధానాన్ని "గ్రేట్" అని కొనియాడారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలను తీసుకుంటున్నట్టు బిల్ గేట్స్ కు చంద్రబాబు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని బిల్ గేట్స్ ప్రశ్నించగా... బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో రికార్డులను భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ఆయనకు వివరించారు. అమరావతి నిర్మాణ వివరాలను కూడా ఆసక్తిగా తెలుసుకున్న బిల్ గేట్స్ "గ్రేట్ వర్క్" అంటూ చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

### ఏం మారినా టీమిండియా

## గెలుపు మాత్రం స్థిరం: అమిత్ షా

ఢిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో భాగంగా కొలంబో వేదికగా జరిగిన హైవోల్టేజ్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. టీమిండియా అద్భుతంగా ఆడిందంటూ కితాబిచ్చారు. ఫార్మాట్లు, వేదికలు, తేదీలు మారినా పాకిస్థాన్‌పై టీమిండియా గెలుపు మాత్రం స్థిరంగా ఉంటోందని పేర్కొన్నారు. టీమిండియాకు ఆయన అభినందనలు తెలియజేశారు. పాకిస్థాన్‌పై విజయం సాధించిన టీమిండియాకు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్థాన్‌పై ప్రశాంతంగా, ధైర్యంగా భారత జట్టు 61 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించిందని అన్నారు. టీ20 మ్యాచ్‌లలో పాకిస్థాన్‌పై భారత్ విజయాలు 8-1కి చేరుకోవడం గొప్ప విషయమని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా అన్నారు. భారత జట్టు కలిసికట్టుగా అద్భుతమైన ప్రదర్శన కనబరిచిందని మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ అన్నాడు. వారి ప్రదర్శన గర్వకారణమని పేర్కొన్నాడు. టీమిండియాలోని ప్రతి ఆటగాడు ప్రశాంతంగా, బలంగా తమ పాత్రను పూర్తి చేశారని ప్రశంసించారు.

## మహిళలకు మరోసారి భారీ కానుక ఇచ్చిన నితీశ్ కుమార్

బీహార్ : బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మహిళలకు శివరాత్రి కానుకను అందించారు. రాష్ట్రంలోని అర్హత కలిగిన మహిళల ఖాతాల్లో రూ.10 వేల చొప్పున నేరుగా జమ చేశారు. తమ ఖాతాల్లో డబ్బు జమ కావడంతో మహిళలు ఖుషీగా ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా ఇలాగే మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేశారు. ఆ డబ్బు ప్రభావంతో మహిళలు పెద్ద ఎత్తున ఓటు వేసి బీజేపీ-జేడీయూ కూటమికి భారీ మద్దతు తెలిపారు. ఫలితంగా ఎన్డీయే కూటమి 202 స్థానాలు కైవసం చేసుంది. నితీశ్ మరోసారి సీఎం అయ్యారు. ఇప్పుడు శివరాత్రి పండుగ సమయంలో మళ్లీ ఖాతాల్లో రూ.10 వేలు జమ కావడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మహిళల సంక్షేమం విషయంలో నితీశ్ ఎప్పుడూ ముందుంటారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## బంగారం ధర రూ.లక్ష కంటే తక్కువకు..?

ఢిల్లీ: బంగారం కొనాలంటేనే భయపడుతున్న సమయంలో.. నిపుణులు పసిడి ప్రియులకు శుభవార్త చెప్పారు. తులం గోల్డ్ రేటు లక్ష రూపాయల కంటే తక్కువకు చేరుకుంటుందని పేర్కొన్నారు. గ్లోబల్ మార్కెట్లో కూడా ఔన్సు ధర 3000 డాలర్లకు చేరుకుంటుందని వెల్లడించారు. రష్యా అమెరికాతో వ్యాపారం చేయడం ప్రారంభిస్తే ఇది సాధ్యమవుతుందని అన్నారు. 2025లో భారీగా పెరిగిన గోల్డ్ రేటు.. 2026 జనవరిలో కూడా అదే రీతిగా ముందుకు సాగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో 10 గ్రాముల ధర రూ.1.80 లక్షల స్థాయికి చేరింది. కాగా గత వారంలో ఎంసీఎక్స్ బంగారం ధర రూ. 1.56 లక్షల (10 గ్రామ్స్) వద్ద నిలిచింది. దీన్నిబట్టి చూస్తే.. ఇప్పుడు పరిస్థితులు కొంత చక్కబడ్డాయని, బంగారం ధరలు స్వల్ప తగ్గుదలను నమోదు చేశాయని తెలుస్తోంది. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రష్యా అమెరికాతో డాలర్లలో (ఖుణ) వ్యాపారం చేయడానికి తిరిగి వస్తున్నట్లు సమాచారం. అంతే కాకుండా.. రష్యన్ అంతర్జాతీయ డాక్యుమెంట్ క్రెమ్లిన్.. అమెరికాతో ఆర్థిక భాగస్వామ్యాన్ని అన్వేషిస్తోందని సూచిస్తోంది. ఈ పరిణామంలో అత్యంత ఆసక్తికరమైన భాగం మాస్కో యుఎస్ డాలర్ ఆధారిత వాణిజ్య ఒప్పందానికి తిరిగి రావడం. ఇది రష్యాతో సహా బ్రిక్స్ దేశాల డీ-డాలరైజేషన్ ప్రయత్నాలకు పెద్ద దెబ్బ అవుతుంది.

రష్యా అంతర్జాతీయ వాణిజ్యాన్ని డాలర్లతో నిర్వహిస్తే.. డాలర్ విలువ భారీగా పెరిగే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలు చేయడం కొంత తగ్గిస్తాయి. ఇవన్నీ బంగారం రేటును గణనీయంగా తగ్గించడంలో దోహదపడతాయి.

భారతదేశంలో నేటి బంగారం ధరలు

ఇండియన్ మార్కెట్లో ఈ రోజు (ఫిబ్రవరి 16) బంగారం ధరలు రూ. 1000 కంటే ఎక్కువ తగ్గాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లోని పసిడి ధరల్లో మార్పులు జరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1.56 లక్షల వద్ద, 22 క్యారెట్స్ తులం బంగారం ధర రూ. 1.43 లక్షల వద్ద ఉన్నాయి.

# ఏడింట 5 కార్పొరేషన్‌లు కాంగ్రెస్ కైవసం..

మొదటి పేజి తరువాయి

రామగుండం, మంచిర్యాల, మహబూబ్ నగర్, నల్గొండలలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చింది. నిజామాబాద్ కార్పొరేషన్ బీజేపీకి అవకాశాలు ఉన్నప్పటికీ, మజ్లిస్ పార్టీ మద్దతుతో దీనిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్‌గా 49వ వార్డు కార్పొరేటర్ ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా మజ్లిస్ పార్టీ 54వ వార్డు కార్పొరేటర్ సల్మా తహసీన్ ఎన్నికయ్యారు.

11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా

కోరం లేకపోవడం వల్ల 11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. జనగాం, తొర్రూరు, ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్ నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్ మున్సిపాలిటీలలో ఎన్నిక వాయిదా పడినట్లు అధికారులు ప్రకటించారు.

## కార్యకర్తల కష్టాన్ని గుర్తించేవారే సంపూర్ణ నాయకులు

అమరావతి: క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తల కష్టాన్ని గుర్తించేవారు.. పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతలుగా మారి పనిచేసేవారే సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారని జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తొలి సభ్యత్వం తీసుకున్నారు. కార్యకర్తల బీమా కోసం రూ.2 కోట్ల చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు అందజేశారు. ఈ నెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐదోవిడత క్రియాశీలక సభ్యత్వ నమోదు మొదలవుతుందని.. పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం వారం ముందే ప్రారంభమవుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. 'తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రెండు స్థానాల్లో జనసేన అభ్యర్థులు గెలిచారు. ఇది చిన్న గెలుపే అయినా మార్పునకు బలమైన సంకేతం. ఏపీకి చెందిన పార్టీ తెలంగాణలో పోటీ చేయడమేంటని కొందరు విమర్శించినా.. జనసైనికులే వారి మాటల్ని తిప్పికొట్టారు. బాధ్యతాయుతమైన యువతను నాయకత్వం దిశగా తీసుకెళ్లడమే మా లక్ష్యం. అందులోభాగంగానే మున్సిపల్ ఎన్నికల్లో దివ్యాంగురాలైన నీత, చెప్పులు కుట్టుకునే సత్యనగేశ్, అంధుడైన కల్యాణ్ వెంకటేశ్‌కు పోటీచేసే అవకాశం లభించింది' అని వివరించారు.

ఉద్యమి.. సాధక్.. ప్రదాత: 'క్రియాశీలక సభ్యుడు, వాలంటీర్ అనే పదాలు పెద్దగా నచ్చలేదు. దృఢచిత్తంతో, కార్యసాధనలో ఎదురయ్యే ఒడుదొడుకుల్ని తట్టుకుని పట్టు వదలకుండా ముందుకు కదిలేవారిని ఉద్యమి అంటారు. ఇకనుంచి సభ్యత్వం తీసుకునే వారిని 'ఉద్యమి' అనే గౌరవప్రదమైన పేరుతో పిలుద్దాం. క్షేత్రస్థాయిలో తన పరిధిలోని సమూహంలో ప్రేరణ కలిగించి.. పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాల పట్ల ఆకర్షితుల్ని చేసి ఉద్యమిలుగా తయారుచేసే బాధ్యత తీసుకునే వారికి 'సాధక్' అనే పేరు నిర్ణయించాం' అని పవన్ కల్యాణ్ చెప్పారు. 'జనసేన అంటే అంతులేని అభిమానం, పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసం, నాయకత్వంపై నమ్మకం ఉన్నా.. ఎంతోమంది తమకున్న పరిమితుల వల్ల రాజకీయాల్లోకి క్రియాశీలకంగా రాలేకపోవచ్చు. పదవి ఆశించకుండానే... పార్టీకి అండగా నిలుస్తూ, సభ్యులకు తోడ్పాటు అందిస్తారు. ఇలాంటివారికి 'ప్రదాత' అనే పేరుతో సముచిత గౌరవం, గుర్తింపు ఇస్తున్నాం' అని వివరించారు. క్రియాశీలక సభ్యత్వాన్ని ఉద్యమి మెంబర్‌షిప్‌గా ప్రకటిస్తున్నామన్నారు.

13 లక్షలకు చేరిన సభ్యత్వం: '2020 సంవత్సరంలో క్రియాశీలక సభ్యత్వం ప్రారంభించినప్పుడు 90వేలు నమోదు చేశాం. ఎన్నికలకు ముందు ఆ సంఖ్య ఆరు లక్షలకు చేరింది. ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు నమోదు చేశాం. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పడుతున్న కష్టాన్ని గుర్తించేలా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కూటమిలో ప్రధాన భాగస్వామ్య పక్షంగా.. ప్రభుత్వ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీశ్రేణులు కృషిచేయాలి' అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత సభ్యత్వ నమోదులో అత్యధిక సభ్యత్వాలు చేర్చినవారితో పవన్ కల్యాణ్ కొద్దిసేపు మాట్లాడారు. పేరుపేరునా పలకరిస్తూ స్వయంగా అల్పాహారం వడ్డించారు. కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పి.హరిప్రసాద్, జనసేన ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?"

మొదటి పేజి తరువాయి

బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన స్వాగతం పలికారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ స్నేహపూర్వకంగా ముందుకు వచ్చి ఆయన్ను పలకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయం చేరుకున్న బిల్ గేట్స్‌కు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్‌లతో పాటు కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘనంగా స్వాగతం పలికారు. సచివాలయానికి చేరుకున్న అనంతరం చంద్రబాబు తన మంత్రివర్గ సహచరులను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం చేశారు.

టెక్నాలజీతో పాలనపై బిల్ గేట్స్ ప్రశంసలు

సమావేశానికి ముందు సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్ సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించారు. పాలనలో టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్ వంటి వినూత్న విధానాల ద్వారా పౌర సేవలను వేగంగా అందిస్తున్న తీరును చంద్రబాబు ఆయనకు వివరించారు. ముఖ్యంగా, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భూ రికార్డులను భద్రపరచడం, ట్యాక్స్ కలెక్షన్ ప్రక్రియ అద్భుతంగా ఉన్నాయని బిల్ గేట్స్ ప్రశంసించారు. తమ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లా కుప్పంలో నడుస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు పనితీరును అడిగి తెలుసుకుని, "దట్స్ నైస్" అంటూ అభినందించారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మెరుగుపరుస్తున్నామని సీఎం చెప్పగా, "గ్రేట్" అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికలో 30 శాతం పచ్చదనం, జల వనరులకు కేటాయించడం బాగుందని, ఇది "గ్రేట్ వర్క్" అని కొనియాడారు.

స్వర్ణాంధ్ర విజన్ 2047.. వ్యూహాత్మక భాగస్వామ్యం

అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వర్ణాంధ్ర విజన్ 2047'పై బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇచ్చారు. 1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసినప్పటి నుంచి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, ఆయన సహకారంతో హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు జరిగిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు. "నాడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ఐటీ రంగంలో మేటిగా నిలిచింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో సంపద సృష్టి జరగాల్సి ఉంది. బిల్ గేట్స్ సహకారంతో వ్యవసాయం, ప్రజారోగ్యం, టెక్నాలజీ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తాం" అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డేటా-ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లు వంటి నగరాలను అభివృద్ధి చేసే ప్రణాళికలను వివరించారు. విద్య, వైద్య రంగాల్లో సాంకేతికతను జోడించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. బిల్ గేట్స్ పర్యటన చారిత్రాత్మకమని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని సీఎం అన్నారు.

### బిల్ గేట్స్‌తో మళ్లీ సమావేశం కావడంపై

# సీఎం చంద్రబాబు స్పందన

మొదటి పేజి తరువాయి

అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌పై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొని, రాష్ట్ర ప్రాధాన్యతా రంగాలపై బిల్ గేట్స్‌కు వివరించారు. ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసి ఐటీ రంగానికి సంబంధించిన తన విజన్‌ను పంచుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. "1997లో నేను తొలిసారి మిస్టర్ బిల్ గేట్స్‌ను కలిశాను. అప్పుడు ఆయనకు నా ఐటీ విజన్‌ను వివరించాను. ఆ రోజు ఒక టెక్నాలజీ ఎకోసిస్టమ్‌ను నిర్మించడంపై మా మధ్య మొదలైన సంభాషణ, ఇప్పుడు ఒక విస్తృత లక్ష్యంగా రూపాంతరం చెందింది. వినూత్న ఆవిష్కరణలను ఉపయోగించి పాలనలో మార్పులు తీసుకురావడం, ప్రజల జీవితాలను పెద్ద ఎత్తున మెరుగుపరచడమే ఆ లక్ష్యం. అమరావతి సచివాలయంలో ఆయనతో మరోసారి భేటీ అయ్యాను. ఈ సందర్భంగా, నా స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను ఆయన ముందు ఉంచాను. ఈ సమావేశంలో మా మంత్రులు, కార్యదర్శులు కూడా పాలుపంచుకుని ఆయనతో సంభాషించారు. మా ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించాం. రాష్ట్ర ప్రజలకు సాధికారత కల్పించి, వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏయే మార్గాల్లో పనిచేయవచ్చో అన్వేషించాం. ఆనాటి మా సంభాషణ నేటి మా విస్తృత లక్ష్యాలకు పునాది వేయడం సంతోషంగా ఉంది" అని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు

# రేవంత్ సర్కార్ సై..?

మొదటి పేజి తరువాయి

రాజకీయ వ్యూహాలపై ముఖ్యమంత్రి మంత్రులతో సుదీర్ఘంగా చర్చించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన రేవంత్.. హంగ్ వచ్చిన స్థానాలపై ఫోకస్ పెట్టాలని మంత్రులకు సూచించారు. మేయర్, ఛైర్మన్ ఎన్నికల నాటికి ఎక్స్ అఫిషియో ఓట్ల వినియోగం ద్వారా అన్ని మున్సిపాలిటీలపై హస్తం జెండా ఎగురవేయాలని మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. కొన్ని చోట్ల ఆశించిన ఫలితాలు రాకపోవడానికి గల కారణాలను విశ్లేషించారు. అంతేకాకుండా ఈ సమావేశంలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, రైతులకు ఇచ్చే ఆర్థిక సాయంపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.

### స్థానిక పోరుకు సై?

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో అదే ఊపును కొనసాగించాలని సీఎం భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను తక్షణమే నిర్వహిస్తే ఎలా ఉంటుందనే అంశంపై మంత్రుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పార్టీ పట్టును మరింత బలోపేతం చేసేందుకు ఇదే సరైన సమయమని సీఎం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని, ఏమాత్రం ఆలస్యం చేయకుండా నోటిఫికేషన్ ఇచ్చే దిశగా అడుగులు వేయాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం.

రైతులకు తీపి కబురు

ఈ సమావేశంలో రైతు భరోసాపై మంత్రులతో రేవంత్ చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధులను ఈనెల 17న విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన నిధుల సర్దుబాటు, లబ్ధిదారుల ఎంపికపై సీఎం అధికారులకు, మంత్రులకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత రైతులకు ఈ ఆర్థిక సాయం అందించడం ద్వారా గ్రామీణ ఓటర్లలో మరింత విశ్వాసం నింపవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది.

# ఉండవల్లిలో అరటితోటను సందర్శించిన బిల్ గేట్స్...

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో ఏపీ ప్రభుత్వం వినియోగిస్తున్న ఆధునిక టెక్నాలజీని, దాని పనితీరును సీఎం చంద్రబాబు ఆయనకు వివరించారు. ఉండవల్లికి విచ్చేసిన బిల్ గేట్స్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రదర్శించి చూపించారు. అరటి తోటలో డ్రోన్ల సహాయంతో మందులు పిచికారీ చేసే విధానాన్ని బిల్ గేట్స్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, తమ రైతులు సంప్రదాయాలను గౌరవిస్తూనే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముందున్నారని, ఇది తనకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. "ఈ విషయాన్నే ఇవాళ ఉండవల్లిలో మిస్టర్ గేట్స్‌తో పంచుకున్నాం. పంటలు, మార్కెట్ ధరలు, నేల స్వభావం ఆధారంగా కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా రైతులకు కచ్చితమైన సలహాలు అందిస్తున్నాం. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని, సుస్థిర వ్యవసాయ పద్ధతులను కూడా చురుకుగా ప్రోత్సహిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు అక్కడి రైతులను అభినందించారు.

## నల్గొండను దేశం గర్వించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యం: కోమటిరెడ్డి

మొదటి పేజి తరువాయి

నూతన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఆయన అభినందనలు తెలిపారు. నల్గొండ తన జన్మభూమి అని కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలోని ప్రతి గల్లీ తన గుండెచప్పుడు అని చెప్పారు. ఈరోజు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రమాణస్వీకారం చేస్తుంటే... తన మనసు ఎంతో గర్వంతో నిండిపోయిందని అన్నారు. నల్గొండను దేశం గర్వించేలా క్లీన్ అండ్ గ్రీన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. "రాజకీయాలకు తావు లేకుండా, మేము ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తాం. ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి ఆధునిక వసతులు చేరేలా చూడడమే నా బాధ్యత" అని మంత్రి ప్రకటించారు. "నాటి ఫ్లోరోసిస్ వ్యతిరేక పోరాటం నుంచి నేటి స్మార్ట్ సిటీ నిర్మాణం వరకు... మీ కోమటిరెడ్డి ఎప్పుడూ మీ తోడుగానే ఉంటాడు. మనందరం కలిసి నవ నల్గొండను నిర్మిద్దాం" అని పిలుపునిచ్చారు.

### తిరుమల శ్రీవారి మే నెల దర్శన కోటా..

# తేదీల వారీగా పూర్తి షెడ్యూల్ ఇదే!

తిరుపతి: తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక ప్రకటన చేసింది. 2026 మే నెలకు సంబంధించిన వివిధ దర్శనాలు, ఆర్జిత సేవలు, గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసేందుకు తేదీల వారీగా షెడ్యూల్‌ను ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించింది.

తేదీల వారీగా కోటా విడుదల వివరాలు:

ఫిబ్రవరి 18: సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డిప్ ప్రక్రియ ఫిబ్రవరి 18న ఉదయం 10 గంటలకు మొదలవుతుంది. భక్తులు ఫిబ్రవరి 20 ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. డిప్‌లో టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించి, టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

ఫిబ్రవరి 21: కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్ల కోటాను అందుబాటులోకి తేనున్నారు.

ఫిబ్రవరి 23: ఈ రోజున మూడు వేర్వేరు కోటాలను విడుదల చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణ టోకెన్లు, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

ఫిబ్రవరి 24: భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటాను ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల బుకింగ్ కోటాను అందుబాటులో ఉంచుతారు.

ఫిబ్రవరి 27: ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. భక్తులు తమకు కావాల్సిన సేవలు, దర్శన టికెట్లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ttdevasthanams.ap.gov.in ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

### తెలంగాణలోని 7 కార్పొరేషన్‌లలో...

# మేయర్, డిప్యూటీ మేయర్‌లు వీరే

హైదరాబాద్: తెలంగాణలో ఏడు కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నిక ప్రక్రియ ముగిసింది. కాంగ్రెస్ పార్టీ ఐదు స్థానాలను గెలుచుకోగా, బీజేపీ కరీంనగర్ మేయర్ పదవిని కైవసం చేసుకుంది. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు సమానంగా సీట్లు రావడంతో రెండు పార్టీలు అవగాహన కుదుర్చుకున్నాయి. మొదటి రెండున్నరేళ్లు మేయర్ పదవి సీపీఐకి, డిప్యూటీ మేయర్ పదవి కాంగ్రెస్‌కు ఇవ్వాలని నిర్ణయించాయి. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ పార్టీ సహకారంతో నిజామాబాద్ మేయర్ పదవిని దక్కించుకుంది. మొదటి నుంచి ఉత్కంఠ రేపిన కరీంనగర్ మేయర్ పదవి బీజేపీకి దక్కింది. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీలు 22 స్థానాల చొప్పున గెలిచాయి. ఇక్కడ బీఆర్ఎస్ 8 సీట్లు గెలుచుకుంది. సీపీఐకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బేషరతుగా మద్దతు ప్రకటించినప్పటికీ, సీపీఐ మాత్రం రొటేషన్ పద్ధతిలో మిత్రపక్షం కాంగ్రెస్ పార్టీతో నడిచేందుకు మొగ్గు చూపింది.

కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్‌లు వీరే

1. కరీంనగర్ కార్పొరేషన్ – మేయర్: కొలగాని శ్రీనివాస్ (బీజేపీ), డిప్యూటీ మేయర్: సునీల్ రావు (బీజేపీ). 2. నిజామాబాద్ కార్పొరేషన్ – మేయర్: ఉమారాణి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్మా తహసీన్ (మజ్లిస్) 3. రామగుండం కార్పొరేషన్ – మేయర్: మహంకాళి స్వామి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: పాతిపెల్లి ఎల్లయ్య (కాంగ్రెస్) 4. కొత్తగూడెం కార్పొరేషన్ – మేయర్: మూడ్ గణేశ్ (సీపీఐ), డిప్యూటీ మేయర్: సిరిపురపు లలిత కుమారి (కాంగ్రెస్) 5. నల్గొండ కార్పొరేషన్ – మేయర్: బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ 6. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ – మేయర్: గుమల్ మమత (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సురేందర్ రెడ్డి (కాంగ్రెస్), 7. మంచిర్యాల కార్పొరేషన్ – మేయర్: మధుకర్ (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: రమ్య మహేశ్ (కాంగ్రెస్).

## పదవులపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

మునుగోడు: మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదవులు శాశ్వతం కాదని, తన నియోజకవర్గం అభివృద్ధి తనకు ముఖ్యమని ఆయన అన్నారు. తనకు పదవులు ఇవ్వకపోయినా పర్వాలేదని మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తే చాలని అన్నారు. కాగా, రాజగోపాల్ రెడ్డి ఇటీవలి వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. తనకు మంత్రి పదవి ఇవ్వాలని, ఆ హామీతోనే తాను పార్టీలోకి వచ్చానని ఆయన ఇటీవల వెల్లడించారు. తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని లేదంటే ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నిస్తానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మళ్లీ అడగబోనని, కానీ తనకూ ఒకరోజు వస్తుందని, ఆ రోజు లాక్కుంటానని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి ఒక్కరే కష్టపడితే కాంగ్రెస్ అధికారంలోకి రాలేదని, పార్టీలోని వారంతా శ్రమించారని అన్నారు. అయితే, మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## 18 నుంచి యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట: ఈ నెల 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భవానీ శంకర్ వెల్లడించారు. యాదగిరికొండపైన ప్రధాన కార్యా లయంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నర్సింహమూర్తి, ప్రధా నార్చకులు కాండూరి వెంకటాచార్యు లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 11 రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు యాదగిరీశుడి క్షేత్రంలో కొనసాగుతా యన్నారు. 18న ఉదయం విష్వక్సేన ఆరాధన, స్వస్తి వాచనం, రాత్రి అంకురార్పణతో ఉత్సవాలను అర్చకులు పాంచ రాత్ర ఆగ మశాస్త్రా నుసారంగా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 20న ఉద యం 9గంటలకు మత్స్యాలంకారంతో అలంకార సేవలు ప్రారంభం అవుతాయని తెలిపారు. 24న రాత్రి 8 నుంచి 8.45 గంటల వరకు ఆలయ తూర్పు మాడ వీధిలో శ్రీస్వామి అమ్మవార్లకు ఎదు ర్కోలు ఉత్సవం జరుగుతుందన్నారు. 25న రాత్రి శ్రీస్వామి అమ్మ వార్ల తిరుకల్యాణ మహోత్సవం ఆలయ ఉత్తర మాడ వీధిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## ప్రజల జీవితాల్లో ఆర్టీజీఎస్ మార్పు తీసుకొస్తోంది

ఉండవల్లి: మానవజీవనాన్ని మెరుగుపరిచేందుకు సేవ చేయాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. పరిపాలనలో వేగాన్ని, వ్యాపార సౌలభ్యాన్ని ఆర్టీజీఎస్ అందిస్తోందని చెప్పారు. ప్రత్యక్షంగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. " 1990లో బిల్ గేట్స్‌ను కలిసినప్పుడు సాంకేతికత ద్వారా పౌరసాధికారత సాధ్యమనే స్ఫూర్తి వచ్చింది. నాటి ఆలోచనలే ఇవాళ టెక్నాలజీ ఆధారిత పరిపాలనకు బాటలు వేశాయి. ఆర్టీజీఎస్ ద్వారా పలు కార్యక్రమాల ప్రదర్శన సంతోషంగా ఉంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి గేట్స్ ఫౌండేషన్ చూపుతున్న నిబద్ధతకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు.

## ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే చంద్రబాబుకు కొంత చేరువలో ఉండేవారు: బిల్ గేట్స్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో సరికొత్త అధ్యాయానికి తెరలేచింది. రాష్ట్ర ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో నవ్యాంధ్రకు కొత్త దశ-దిశ లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సాధికారత, సంపద సృష్టి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ సోమవారం అమరావతిలో పర్యటించారు. ఈ సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. బిల్ గేట్స్ రాకను చారిత్రాత్మకమని అభివర్ణించిన సీఎం, ఈ భాగస్వామ్యం రాష్ట్ర ప్రజల సాధికారతకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. 1997లో తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటు ఆవశ్యకతను వివరించిన నాటి నుంచి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలుపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## జెండా మోసిన కార్యకర్తల అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలి

కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మరోసారి తన పార్టీపై అసహనం వ్యక్తం చేశారు. జగిత్యాలలో కాంగ్రెస్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ గెలుపుపై విచారం వ్యక్తం చేశారు. ఛైర్మన్ స్థానం దక్కినందుకు సంతోష పడలా లేక బాధ పడాలా అర్థం కావడం లేదన్నారు. సమిండ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి ఎమ్మెల్యే సంజయ్ ని కలిసిన కొద్ది రోజుల్లోనే ఛైర్‌పర్సన్ పదవిలో కూర్చోవడమేంటని విచారం వ్యక్తం చేశారు..కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి ఛైర్‌పర్సన్ పదవి ఇవ్వాలని మొదటి నుంచీ తాను మొత్తుకుంటున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఎమ్మెల్యే నాయకత్వంలోనే పని చేస్తే ఇంకా తాను కాంగ్రెస్‌లో కొనసాగాలా అని ప్రశ్నించారు. జెండా మోసిన కార్యకర్తల అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలన్నారు.

## 'కూటమి నేతలు కల్తీ రాజకీయాలు చేస్తే సహించేది లేదు'

కూటమి నేతలు కల్తీ రాజకీయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు పిఠాపురం వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ వంగా గీతా. మహా శివరాత్రి సందర్భంగా పిఠాపురం పాదగయ సాక్షిగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తిరుమల పవిత్రతను రోడ్డెక్కించారని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తిరుమల లడ్డూ ప్రసాదంపై కల్తీ ఆరోపణలు చేసిన కూటమి నాయకులు.. ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు వంగా గీతా. రాష్ట్ర బడ్జెట్‌లో సూపర్‌సిక్స్ పథకాలకు పంగనామం పెట్టిన కూటమి ప్రభుత్వం.. పథకాలకు నిధులు కేటాయించకుండా గుడ్డి సున్నా చూపించారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై దాడులక పాల్పడి అక్రమ కేసుల పెట్టడమేనా పరిపాలన అంటే? అని ఆమె నిలదీశారు

# అపరిశుభ్రతకు నిలయంగా మారిన వాంబే.రాజీవ్ గృహకల్ప కాలనీలు

చర్యలు తీసుకొని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్.



**రంగారెడ్డి ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి 106 డివిజన్ పరిధిలోని వాంబే. రాజీవ్ గృహకల్ప కాలనీవాసులు ఇండ్ల మధ్య చెత్తకుప్పలు వేయడంతో అపరిశుభ్రతకు నిలయంగా మారాయని చెత్త కుప్పలను వెంటనే జిహెచ్ఎంసి అధికారులు స్పందించి సిబ్బందిచే తొలగించివేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో 10 సంవత్సరాలు పని చేసిన మాజీ కార్పొరేటర్ చెత్త తొలగించడంలో పూర్తిగా విఫలమయ్యాడని నేటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు దుయ్యబట్టారు. చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకొని వాంబే కాలనీల మధ్య ఉన్న మురికి చెత్తను జెసిబిల ద్వారా తొలగించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని. ఇప్పటికే అంత చిక్కని రోగాలతో డాక్టర్లు సతమతమవుతున్నారని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. చెత్తకుప్పలు వేసిన వారిపై తగిన జరిమానా జిహెచ్ఎంసి అధికారులు విధించాలని అందులో పని చేసే సిబ్బంది కూడా చెప్తున్నారు. ఎక్కువ శాతం రాజీవ్ గృహకల్పలో అక్రమ కట్టడాలు నిర్మించడంతో కనీసం అంబులెన్స్.ఫైర్ ఇంజన్. స్కూల్ బస్సులు రాకుండా అగమ్య గోచరంగా తయారైందని. అక్రమ కట్టడాలు నిర్మించిన ప్రజలపై హైడ్రా కమీషనర్ రంగనాథ్ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ఎస్ ఎస్ కె కేంద్రం, వై ఆర్ జి లింక్ వర్కర్స్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో వార్డు సభ్యుల శిక్షణ తరగతుల కార్యక్రమంలో పలు ఆరోగ్య విషయాలపై ఆయా సంస్థల ప్రతినిధులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీణా ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడారు. ఐసీటీసీ కౌన్సిలర్ మేక నాగరాజు, ఎస్ ఎస్ కే మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ లు హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, హెచ్ బి ఎస్సూ+, హెచ్ సి వి, ఆర్ బి ఎస్, ఎం పి, డెంగ్యూ, చాతి సమస్యలు, టిబి లక్షణాలు, 1097 సేవల గురించి అవగాహన కల్పించారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయా సేవలను వినియోగించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, టి ఓ టి లు అల్లాడి రమేష్, తిరుపతి, యాకూబ్, పి రమేష్, ఎస్ ఎస్ కె ఔట్రిచ్ వర్కర్లు కృష్ణమూర్తి, శ్వేత, లింక్ వర్కర్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశ దిశ మార్చిన కేసీఆర్

ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి...





**ఆలేరు ఫిబ్రవరి 17.(అఖండభూమి న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఆకు పోట్లను ఎదుర్కొని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికైన కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, దశలో మార్చారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, ఆలేరు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం డయాలసిస్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ఆలేరు అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన కృషిని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని సబండ వర్గాలకు కేసీఆర్ ప్రభుత్వంలో అందజేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేటి ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని భజనత్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కళ్యాణి మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, నాయకులు కొలుపుల హరినాథ్, జూకంటి ఉప్పలయ్య, యాట విజయలక్ష్మి, జ్యోతి, మామిడాల ఆంజనేయులు, పూల శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు....


# నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను సన్మానించిన క్యామ



**చేర్యాల ఫిబ్రవరి 17. (అఖండభూమి న్యూస్ ):** సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముస్త్యాల అరుణ బాల నర్సయ్య వైస్ చైర్మన్ గా మేడశెట్టి ఉమా శ్రీధర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేశం శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ తో కలిసి మంగళవారం నాడు నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లను శాలువాతో సన్మానించి, శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేసి, కురుమ సామాజిక వర్గ బలోపేతం కోసం కృషి చేయాలి

తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు సంపత్...



**ఆలేరు ఫిబ్రవరి 17. (అఖండభూమి న్యూస్):** తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పాలన చేసి, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోవాలని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ముత్త సంపత్ కురుమ నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లకు సూచించారు. కురుమ సామాజిక వర్గం గుర్తింపు లేని కులంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కురుమ కులానికి చెందిన జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ చైర్మన్గా కడకంచి బాలమణి శ్రీనివాస్ కురుమ, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ చైర్మన్గా బీజనింగ్ బాలమని భాస్కర్ కురుమ, వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్గా నాగమణి కురుమ, గద్వాల జిల్లా అలంపూర్ మున్సిపల్ చైర్మన్గా పెండ్లి జయరాములు కుర్మ, సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్గా ఎం సుమలత కురుమ, మంచిర్యాల జిల్లా కార్పొరేషన్ డిప్యూటీ మేయర్గా చల్ల రమ్య కురుమలతో పాటు అనేకమంది మున్సిపల్ వైస్ చైర్మన్గా, కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా విజయం సాధించారని అన్నారు. ఎన్నికైన వారందరికీ తెలంగాణ కురుమ సంఘం తరపున హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేసి, కురుమ సామాజిక వర్గానికి ఉన్న మంచి పేరును మరింత చాటి చెప్పాలని పిలుపునిచ్చారు....

# అశ్వారావుపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**అశ్వారావుపేట,ఫిబ్రవరి 17 అఖండ భూమి న్యూస్** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో కాసాని చంద్రమోహన్,నాగ శేష పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా 12 ఏళ్లు శాంతియుత మార్గంలో అలుపెరుగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి కరువు నేలను సిరుల తెలంగాణగా మార్చి దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థాయిలో నిలిపారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులకు,నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు సహకరించిన మీడియా మిత్రులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసి, బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులకు ధైర్యం చెప్పి, రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం ఓడిపోయారని నిరాశ పడకుండా ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పుడు రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని,రాబోయే రోజుల్లో తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జుజ్జూరపు వెంకన్న బాబు,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సున్నం నాగమణి,వగ్గేలా పూజా, శ్రీభూక్య ప్రసాద్,కౌన్సిలర్లు కొల్లి రవి కిరణ్,భూక్య ఉదయ జ్యోతి, నాయకులు మాజీ జెడ్పిటిసి జూపల్లి రమణారావు,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,మాజీ జడ్పీటీసీ అంకిత మల్లికార్జునరావు,మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్,సంకా ప్రసాద్,సత్యవరపు సంపూర్ణ,యూ.ఎస్ ప్రకాష్, ఆరేపల్లి గోవింద్,ఆరెపల్లి రాంబాబు,కొనకళ్ళ శ్రీనివాస్, చిక్కం గోపికృష్ణ,చెక్క మాధురి, సంకుల స్వరూపారాణి,ఏలేటి పార్వతి,రఘురాం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని,కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి భారీ మెజారిటీతో మరోసారి ఎమ్మెల్యే కావాలని కోరుచు కొడమంచిలి హరీష్ కుమార్ సంకల్ప పాదయాత్ర

**ఆలమూరు, ఫిబ్రవరి 17(అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన రంగురంగుల హామీలు నేడు నీటి మూటలుగా మిగిలాయని, అరాచక పాలనతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగి జగనన్న సుపరిపాలన మళ్ళీ రావాలని కోరుకుంటూ రాష్ట్ర మేధావుల వర్గం కార్యదర్శి కొడమంచిలి హరీష్ కుమార్ భారీ సంకల్ప పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో సుపరిపాలన అందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, కొత్తపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,వైయస్సార్ సిపి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి భారీ మెజారిటీతో మరోసారి ఎమ్మెల్యే కావాలి అని అందుకోసం దైవ ఆశీస్సుల కోసం 'సంకల్ప పాదయాత్ర' చేపడుతున్నట్లు రాష్ట్ర మేధావుల వర్గం కార్యదర్శి కొడమంచిలి హరీష్ కుమార్ ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అరాచకాలను అంతం చేసి, దేవుడి దయతో ప్రజలందరికీ మేలు చేసే వైసిపి ప్రభుత్వాన్ని మళ్ళీ అధికారంలోకి తీసుకురావడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, ఎన్నికల మేనిఫెస్టోలోని 'సూపర్ సిక్స్' హామీల ఊసే లేదని విమర్శించారు. మహిళలకు ఆర్థిక భరోసా:నెలకు రూ.1500 ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. యువతకు నిరుద్యోగ భృతి,20 లక్షల ఉద్యోగాల ఊసే లేదు, నిరుద్యోగ భృతి అమలులో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయం అందక రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు యోచన, బడ్జెట్ కేటాయింపుల్లో అస్పష్టత మరియు అభివృద్ధి కుంటుపడటం వంటివి కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో రావలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఒక్కటే మార్గమని, అందుకు భగవంతుడి ఆశీస్సులు కోరుతూ ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 20న రావులపాలెం నుండి వైయస్సార్ సిపి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆశీస్సులతో యాత్ర మొదలయ్యి విజయవాడలోని గుణదల మేరీ




మాత కొండ వరకు ఈ యాత్ర కొనసాగుతుంది అని హరీష్ తెలిపారు. ఈ యాత్ర ద్వారా ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, రాబోయే రోజుల్లో జగనన్న ఎంపిక చేసే అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలిచి, ప్రజలకు అండగా నిలవాలని హరీష్ కుమార్ ఈ సంకల్పం తీసుకున్నారు. ఈ యాత్రలో వైసీపీ నాయకులు,కార్య కర్తలు,అభిమానులు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు మరియు వైసిపి క్యాడర్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పంచాయతీలకు ట్రై సైకిల్లు ఆరు డస్ట్ బిన్నులు పంపిణీ

రాష్ట్ర జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ ఎంపీపీ బడుగు రమేష్



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ఉన్న 33 పంచాయతీలకు ట్రై సైకిళ్లు ఆరు డస్ట్ బిందువులను అందజేశారు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న రాష్ట్ర మాజీ డిసిసి చైర్మన్ ఎన్ వి ప్రసాద్ ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకే ఈ ట్రై సైకిళ్లను అందజేయడం జరిగిందన్నారు. వీటిని పంచాయితీ సిబ్బంది సక్రమంగా ఉపయోగించాలని వారు కోరారుఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జెడివి ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు పరిశీలించిన ఆలమూరు ఎంపీడీఓ రాజు



**ఆలమూరు, ఫిబ్రవరి 17(అఖండ భూమి న్యూస్):** డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం, పినపళ్ళ గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు జరుగుతుండగా ఈ పనుల పురోగతిని ఆలమూరు మండల ఎంపీడీఓ రాజు స్వయంగా పరిశీలించారు. పినపళ్ళతో పాటు ఆలమూరు మండలంలోని ఆయా గ్రామాల్లో కూడా విలేజ్ హెల్త్ క్లినిక్ల నిర్మాణం జరుగుతుండగా ఈ క్లినిక్ల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది అని అన్నారు. పనులు త్వరగా పూర్తి చేసి ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించాలని ఎంపీడీఓ రాజు సూచించారు. ఈ విలేజ్ హెల్త్ క్లినిక్లు గ్రామస్థులకు సౌకర్యవంతమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఈ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లో డాక్టర్ల సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఉపయోగపడతాయి అని ఆయన అన్నారు.


# కస్తూరీ భా పాఠశాలలో నులిపురుగుల దినోత్సవం



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకుని కొయ్యూరు కస్తూరీ భా పాఠశాలలో విద్యార్థినిలకు నులిపురుగుల మాత్రలు వేయించారు. ఎంపీడీవో జీవిడి ప్రసాద్, స్థానిక హెచ్ సి వైద్యాధికారి జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆ పాఠశాలలో విద్యార్థినీలందరికీ నులిపురుగు మాత్రలను వేయించారు. ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఇదే రోజు ఈ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలో అన్నీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఈ నులిపురుగుల నివారణకు ముందస్తు జాగ్రత్తలతో ప్రతి విద్యార్థికి అల్బేండజోల్ , డివర్మింగ్ మాత్రలను వేయించాలని చూశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సత్యవతి కార్యదర్శి అప్పారావు, పాఠశాల సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి జోనల్ సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి "తోట దొరబాబు "




**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయమైన మంగళగిరి లో జోనల్ సమావేశంలో ఏజెన్సీ ప్రాంత టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొయ్యూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు సొసైటీ అధ్యక్షుడు సుమ్మర్ల సాంబశివరావు చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిలో ఊర్మిల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గరెంగి రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ మన్యంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు అనేక సూచనలు సలహాలు ఈ సమావేశంలో తెలియజేశారని ఆయన అన్నారు. రానున్న స్థానికఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపునకు విశేషంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ఆలేరు ఫిబ్రవరి 17.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని భగవంతుని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అభివృద్ధి చిరస్మరణీయమని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలోని పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బండి పృద్విరాణి శ్రీనివాస్, నాయకులు బీజని బాలరాజు, ఇంజ రాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండ చంద్రారెడ్డి, ముద్దేపాక నరసయ్య, అంజన్, గంగాధరి రాజు, సంగి స్వామి, కళ్లెం రవి, ఆలేటి నరసయ్య, బొప్పాపురం వెంకటేష్, బొడ్డు మహేందర్, పిల్లిట్ల శేషాద్రి, ముద్దపాక కృష్ణ, ఎర్ర నగేష్, గ్యార సుదర్శన్, అల్వాల చంటి, గ్రామ పురప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి,జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో ఎంపీడీవో ఏ. రాజు





**ఆలమూరు, ఫిబ్రవరి 17(అఖండ భూమి న్యూస్):** ఆరోగ్యవంతమైన బాల్యమే దేశానికి బలం. పిల్లల పెరుగుదలకు ఆటంకంగా మారే నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని ఆలమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఏ. రాజు అన్నారు. మంగళవారం కొత్తూరు హైస్కూల్లో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ అప్పాజీ మాట్లాడుతూ పాఠశాల వయస్సు పిల్లల్లో రక్తహీనతను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగకరమని, ప్రతి విద్యార్థి తప్పకుండా ఈ మాత్రలు తీసుకునేలా ఉపాధ్యాయులు జాగ్రత్త వహించాలని సూచించారు. వైద్యులు సాయి కిషోర్, భాగ్యశ్రీలు నులిపురుగుల వల్ల పిల్లలకు రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక బలహీనత వంటి సమస్యలు కలుగుతాయని వివరించి, 1 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ వయస్సును బట్టి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే నులిపురుగుల నివారణకు భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం, గోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించడం, శుభ్రమైన తాగునీరు వినియోగించడం, పండ్లు కూరగాయలు శుభ్రంగా కడగడం, ఆహారంపై మూతలు పెట్టడం, బయట తిరిగేటప్పుడు చెప్పులు ధరించడం, బహిరంగ మల విసర్జన మానుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# మందమర్రి జీఎం ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్డమానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు





**బెల్లంపల్లి ఫిబ్రవరి 17(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ అలాగే,డీజీఎం (ఐ ఈ డీ ) కిరణ్ కుమార్ ను నూతనంగా ఏరియాకు బదిలీ పై వచ్చిన డీజీఎం పర్సనల్ సీ హెచ్ అశోక్ ను మర్యాద పూర్వకంగా కలిసి, సింగరేణి లోని కార్మికులు ఎదుర్కుంటున్న పలు సమస్యలపైన మాట్లాడడం జరిగినది. ముఖ్యంగా సింగరేణి సంస్థలో ఎస్సిఎస్టీ కార్మికులు ఎదుర్కుంటున్న పలు సమస్యలు అలగే సింగరేణి కార్మికులకు రావలసిన పదోన్నతుల విషయం ఆర్ ఓ ఆర్ రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ లో కార్మికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రమోషన్లు వచ్చే విధంగా చూడాలని జీఎం ను కోరడం జరిగినది. దికికి జీఎం సానుకూలంగా స్పందిస్తూ ఆర్ ఓ ఆర్ విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూస్తానని అర్హులైన కార్మికులకు తక్షణమే రిజర్వేషన్ ఫలాలు అందేలా చూస్తానని అన్నారు. ఈ సందర్భంగా జీఎం కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది...

# ఆచరణాత్మక,బడ్జెట్... ప్రజల కలలకు ప్రతిరూపం : ప్రతిపాటి

కష్టాలు ఎన్ని ఉన్నా ప్రజాసంక్షేమం..రాష్ట్రాభివృద్ధి కర్తవ్యాన్ని మరువని బడ్జెట్.

తాజా బడ్జెట్ అంకెల రూపమే కాదు.. రాష్ట్ర పునర్నిర్మాణానికి సిద్ధం చేసిన ఆర్థిక శిలాఫలకం.

తల్లికి వందనం అమలు, ఆచరణతో లోకేశ్ చరిత్ర సృష్టించారు

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాకారం చేసే బలమైన ముందడుగు ఈ బడ్జెట్

చంద్రబాబు ఆలోచనలు, దూరదృష్టితో అన్నివర్గాలకు సామాజిక, ఆర్థిక వృద్ధి.

కళ్లుండి చూడలేని కబోదుల్లా వైకాపా నాయకులు రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడుతున్నారు

రాష్ట్ర వార్షిక బడ్జెట్ పై చర్చ సందర్భంగా శాసనసభలో మాజీమంత్రి ప్రతిపాటి ప్రసంగం



**చిలకలూరిపేట ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్);** 2026-27 రాష్ట్ర వార్షిక బడ్జెట్ రాష్ట్రాభివృద్ధికి దిక్సూచి అని, ప్రభుత్వానికి ఎన్నికష్టాలున్నా.. ప్రజా సంక్షేమం.. రాష్ట్రాభివృద్ధి అనే కర్తవ్యాలను మరువని బడ్జెట్ అని, తాజా బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ ప్రజల కలలకు ప్రతిరూపంగా నిలవనుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై చర్చ సందర్భంగా శాసనసభలో ప్రత్తిపాటి మంగళవారం మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే క్లుప్తంగా...! "రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చే కీలక ఘట్టం తాజా బడ్జెట్ తో ఆవిష్కృతం కానుంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యసాధనకు ప్రతీకగా ఈ బడ్జెట్ నిలవనుంది. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రానికి నమ్మకాన్ని అందించేలా కూటమిప్రభుత్వం తాజా బడ్జెట్ ను తీర్చిదిద్దింది. ఇది దీర్ఘకాలిక వృద్ధికి గ్రోత్ ఇంజిన్ గా నిలవనుంది.ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పాలకుల కర్తవ్యాన్ని ప్రజల ముందుంచిన ముఖ్యమైన ప్రకటన అనే చెప్పాలి. రాష్ట్రచరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఈ ఆర్థిక సంవత్సరానికి అక్షరాలా 3,32,205 కోట్ల బడ్జెట్ ను ప్రజల ముందు ఉంచారు. ఇది కేవలం సంఖ్య మాత్రమేకాదు.. రాష్ట్ర పునర్నిర్మాణానికి సిద్ధం చేసిన ఆర్థిక శిలాఫలకమనే చెప్పాలి. రూ.53,915 కోట్లకు మూలధన వ్యయం పెంచడమనేది రాష్ట్ర భవిష్యత్ పై నమ్మకాన్ని పెంచనుంది. రెవెన్యూ లోటు తగ్గింపు ఆర్థిక క్రమశిక్షణకు, దీర్ఘకాలిక స్థిరత్వానికి రక్షణగా నిలవనుంది.

**రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలిచింది...**

వ్యవసాయంలో ఏఐ వినియోగం, ఇతర సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై ప్రపంచ పారిశ్రామిక దిగ్గజం బిల్ గేట్స్ ప్రశంసలు దక్కడం నిజంగా అభినందనీయం. రైతు శ్వాసే రాష్ట్రానికి శక్తి. రైతు చెమటతోనే నేల పండుతుంది. రైతు చిరునవ్వుతోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.53,752 కోట్లు కేటాయించడం ద్వారా ఈ ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలిచింది. నీరున్న చోటనే పంట .. పంట ఉన్నచోటే అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. పోలవరం నిర్మాణానికి రూ.6,150 కోట్ల కేటాయించిన ప్రభుత్వం.. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తిచేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతోంది. అన్నదాతా సుఖీభవ కింద ప్రతి రైతుకు ఈ ప్రభుత్వం ఏడాదికి రూ20వేల ఆర్థిక సాయం అందిస్తోంది. బడ్జెట్లో ఈ పథకానికి రూ.6,300 కోట్లు, ధరల స్థిరీకరణకు రూ.500 కోట్లు కేటాయించడం గమనార్హం. వ్యవసాయంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం ప్రాముఖ్యత ఇచ్చింది.

**తల్లికి వందనం అమలు. ఆచరణతో లోకేశ్ రికార్డు సృష్టించారు.**

సామాజిక న్యాయం బడ్జెట్ కేటాయింపుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళల సంక్షేమానికిబడ్జెట్లో రూ.91,527 కోట్లు కేటాయించడమే అందుకు నిదర్శనం. అందులో బీసీ సంక్షేమానికే రూ.51వేలకోట్లు కేటాయించడం నిజంగా చరిత్రే. విద్యకు పేదరికం అడ్డుగా మారకూడదన్న సత్సంకల్పంతో దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని విధంగా ఈ ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా చదువుకునే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15వేలు ఇస్తున్నాం. అందులో రూ.2 వేలు పాఠశాలల్లో మౌలిక వసతుల నిర్వహణకు వినియోగించడం జరుగుతోంది. ఈ పథకం అమల్లో విద్యాశాఖ మంత్రి లోకేశ్ కృషి వర్ణనాతీతం. తల్లికి వందనం పథకం అమలుకు రూ.9,407 కోట్లు కేటాయింపులతో రాష్ట్రం దేశంలోనే ఒక రికార్డు సృష్టించిందని గర్వంగా చెబుతున్నా. సామాజిక పింఛన్ల చెల్లింపులకోసం రూ.27,714 కోట్లు కేటాయించడం మరో గొప్ప ఘనత.

**జీఎస్డీపీ సామాన్యం కాదు..**

రాజధాని అమరావతి ఆర్థిక చైతన్యానికి కేంద్ర బిందువుగా నిలవనుంది. ప్రజా రాజధాని నిర్మాణానికి రూ.6వేల కోట్లు కేటాయించారు. 20 నెలల కాలంలో 20 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ అనేది చంద్రబాబు, లోకేశ్ లకే సాధ్యమైన ఎఛీవ్ మెంట్. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం దూసుకుపోతోంది. 20 నెలల్లో 11.75 జీఎస్డీపీ వృద్ధిరేటు సాధించడం సామాన్య విషయం కాదు. ఇది ఆర్థిక పునరుజ్జీవానికి బలమైన సంకేతం. ఈ బడ్జెట్ ముమ్మాటికీ ప్రజా ప్రయోజనాలకోసమే రూపొందించబడింది.

**వైకాపాకు జ్ఞానం వస్తుంది....**

2019-24 మధ్య రాష్ట్రంపై పొరుగురాష్ట్రాల్లో ఎలాంటి చర్చ జరిగింది.. ఇప్పుడు కూటమిప్రభుత్వం వచ్చాక రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలనపై ఏం చర్చ నడుస్తోందో ప్రతి ఒక్కరూ నిశితంగా గమనిస్తున్నారు. వైకాపా నాయకులు బయటకు వెళ్లి ఫీడ్ బ్యాక్ తీసుకుంటే.. అసత్యాలు, అబద్ధాలతో సంక్షేమానికి, అభివృద్ధికి అడ్డుపడరు. ఇండియాలో ఏ రాష్ట్రానికి వెళ్లి పరిశీలించినా.. ఏపీలో చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలు.. ఆయన దార్శనికత ఫలితాలు వైకాపా నేతలకు అర్థమవుతాయి. కళ్లుండి చూడలేని కబోదుల్లా మారి, రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి, అభివృద్ధికి అడ్డుపడాలనే వారి దుర్మార్గపు ఆలోచనలు మారాలి. వైకాపా నాయకులు దేశమంతా తిరిగితే వారికి కచ్చితంగా జ్ఞానం వస్తుందనే భావిస్తున్నాం.

**చంద్రబాబు అన్నివర్గాలకు సామాజిక, ఆర్థిక వృద్ధి**

రైతులకు చిరునవ్వు, మహిళలకు ఆర్థిక భరోసా, యువత భవిత లక్ష్యాల సాధనకు ఈ బడ్జెట్ ప్రధాన మార్గంగా నిలవనుంది అనడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాకారం చేసే బలమైన ముందడుగు ఈ బడ్జెట్. చంద్రబాబు ఆలోచనలు, దూరదృష్టితో బడ్జెట్లో అన్నివర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక వృద్ధికి బడ్జెట్ దోహదం చేయనుంది." అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు సమాజం సహకరించాలి

బాల్యవివాహాల నిర్మూలనకు సమాజం సహకరించాలి.



**జి.మాడుగుల, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని సీడ్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ నాగమణి పిలుపునిచ్చారు. జి.మాడుగుల మండలంలోని కొక్కిరపల్లి, పాలమామిడి, చిన్నబంధవీధి గ్రామాల్లో సీడ్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా ప్రచార రథం ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు బాల్యవివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలను వివరించారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల బాలికలకు వివాహం జరిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఒ. నెం.31, 39 ప్రకారం బాల్యవివాహాలకు మద్దతు ఇచ్చిన వారిపైనా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. బాల్యవివాహం ఒక సామాజిక అనర్థమని, ఇది బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బాల్యవివాహాల నిరోధానికి గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువత కలసికట్టుగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడ్ కోఆర్డినేటర్ నాగమణి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. సి.ఎస్.డబ్ల్యూ ఈశ్వరి, రావణకుమారి, ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ బాల్యవివాహాల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, అంగనవాడి వర్కర్లు అవగాహన ర్యాలీలో పాల్గొని గ్రామస్తులకు సమాచార పత్రాలు పంపిణీ చేశారు. ప్రచార రథం ద్వారా నినాదాలు చేస్తూ బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారు. బాల్యవివాహాల నిర్మూలనతోనే బాలికల విద్యాభివృద్ధి, సురక్షిత భవిష్యత్తు సాధ్యమవుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ నాగమణి పిలుపునిచ్చారు. జి.మాడుగుల మండలంలోని కొక్కిరపల్లి, పాలమామిడి, చిన్నబంధవీధి గ్రామాల్లో సీడ్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా ప్రచార రథం ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు బాల్యవివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలను వివరించారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల బాలికలకు వివాహం జరిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఒ. నెం.31, 39 ప్రకారం బాల్యవివాహాలకు మద్దతు ఇచ్చిన వారిపైనా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. బాల్యవివాహం ఒక సామాజిక అనర్థమని, ఇది బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బాల్యవివాహాల నిరోధానికి గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువత కలసికట్టుగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడ్ కోఆర్డినేటర్ నాగమణి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. సి.ఎస్.డబ్ల్యూ ఈశ్వరి, రావణకుమారి, ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ బాల్యవివాహాల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, అంగనవాడి వర్కర్లు అవగాహన ర్యాలీలో పాల్గొని గ్రామస్తులకు సమాచార పత్రాలు పంపిణీ చేశారు. ప్రచార రథం ద్వారా నినాదాలు చేస్తూ బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారు. బాల్యవివాహాల నిర్మూలనతోనే బాలికల విద్యాభివృద్ధి, సురక్షిత భవిష్యత్తు సాధ్యమవుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

రైతులు వెంటనే నమోదు చేసుకోవాలి.



**ఎల్.ఆర్.బి. పాత్రుడు, వ్యవసాయ అధికారి ఇన్‌చార్జి, జి.మాడుగుల.ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పి ఎం కిసాన్) కింద సంక్షేమ పథకం పొందుతున్న రైతుల్లో ఇంకా సుమారు 6,000 మంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాల్సి ఉందని వ్యవసాయ అధికారి ఇన్‌చార్జి ఎల్.ఆర్.బి. పాత్రుడు తెలిపారు. జి. మాడుగుల మండలం పాలకొండలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమమని నిర్వహించారు. ప్రతి వ్యక్తికి ఆధార్ ఎంత ముఖ్యమో, ప్రతి రైతుకు భూ ఆధార్/ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి అంతే కీలకమని ఆయన స్పష్టం చేశారు. మార్చి నెల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే విత్తనాలు, వ్యవసాయ యంత్ర సామాగ్రి, అన్నదాత సుఖీభవ, పీఎం-కిసాన్, బ్యాంకు రుణాలు సహా వ్యవసాయ అనుబంధ శాఖల అన్ని సంక్షేమ పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి తప్పనిసరిగా ఉండాలన్నారు. రిజిస్ట్రేషన్ లేకపోతే ఎలాంటి పథకాలు అందవని హెచ్చరించారు. ఈ నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు వ్యవసాయ శాఖ సిబ్బంది సచివాలయాల్లో లేదా సిగ్నల్ పాయింట్ల వద్ద అందుబాటులో ఉండి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని తెలిపారు. కాబట్టి రైతు సోదరులు ఆలస్యం చేయకుండా తమకు దగ్గరలోని వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రైతులు, సచివాలయ సిబ్బంది అందరూ సహకరించాలని కోరిన ఎల్.ఆర్.బి. పాత్రుడు, భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అందని పక్షంలో వ్యవసాయ శాఖను బాధ్యులుగా నిలబెట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

## నులీపురుగుల నివారణపై అవగాహనతోనే ఆరోగ్య భవిష్యత్తు.

వి. సౌజన్య లక్ష్మి, రాష్ట్ర ఎన్ టి ఈ పి కార్యక్రమ ప్రతినిధి.



**జి.మాడుగుల, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** జాతీయ నులీపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు రాష్ట్ర చీజ్రూ కార్యక్రమ ప్రతినిధి వి. సౌజన్య లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఆధ్వర్యంలో బాయ్స్ టు ఏపీఆర్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులకు నులీపురుగుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ఆశీఖుశ్రీ ుబఎవతీఎబశ్రీశింఅం జుశ్రీఅఎఅఫ్ఆశీఅ ుాతీశీస్త్రతీఖఎఎవ (చీజ్రూ) (ఆంధ్రప్రదేశ్ -- గుంటూరు) తరఫున వి. సౌజన్య లక్ష్మి పాల్గొని, పిల్లల్లో నులిపురుగుల సమస్య ఎలా వస్తుంది, పరిశుభ్రత లోపం వల్ల కలిగే దుష్పరిణామాలు, చేతులు శుభ్రంగా కడగడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, కాలానుగుణంగా డీ-వార్మింగ్ మాత్రలు తీసుకోవడం వంటి అంశాలను వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ ఇందిరా, డాక్టర్ కిషోర్, అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా =దీూఖ మేనేజర్ వై.కిషోర్ కుమార్ పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య సూచనలు అందించారు. ముఖ్యంగా పాఠశాల వయస్సు పిల్లలు నులిపురుగుల బారిన పడితే రక్తహీనత, బలహీనత, చదువుపై ప్రభావం పడే ప్రమాదం ఉందని వారు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, నుల్లుపురుగుల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని సంకల్పం చేశారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం పెరిగి, సమాజమంతటా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## మాచవరం మండలంలో 94 శాతం మంది విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ. డాక్టర్ అన్వేష్



**మాచవరం ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మాచవరం మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో 94 శాతం మంది విద్యార్థులు విద్యార్థులకు ఈ మందులు పంపిణీ చేశామని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ అన్వేష్ మంగళవారంతెలిపారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఈ మందులు వాడటం వల్ల జరిగే ఉపయోగాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ నులుపురుగుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని విద్యార్థులకు ఆల్బెండిజాల్ టాబ్లెట్ వాడటం వలన కడుపులో ఉన్న చెడు పురుగులు కరిగిపోతాయి అన్నారు అలాగే విద్యార్థులు ఆటలు ఆడే సమయంలో చేతులకు మట్టి అంటి తద్వారా అది నోటిలోకి వెళ్లి బ్యాక్టీరియాగా మారుతుందని దీని నివారించేందుకు ఈ మందు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు అలాగే ఈ కార్యక్రమాన్ని మరోసారి ఈనెల 24వ తేదీన నిర్వహిస్తామన్నారు ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్లు పలువురు ప్రజాప్రతినిధులు విద్యార్థులకు ఈ హాల్బెండిజర్ మందులను పంపిణీ చేశారు అలాగే అంగన్వాడీ సెంటర్లో కూడా చిన్నారులకు అర్ధగోళి ఆల్బెండు జాల్ టాబ్లెట్లు వేసామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రసాద్ ఎమ్మెల్యే పీహెచ్సీ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## అడక చిన్న సాంబయ్య మృతి పార్టీకి తీరని లోటు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



**మాచవరం ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు ఆడక చిన్న సాంబయ్య మృతి పార్టీకి తీరని లోటు అని గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మొర్జంపాడు గ్రామంలో చిన్న సాంబయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. పార్టీపరంగా చిన్న సాంబయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాచవరం మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా చిన్న సాంబయ్య చిత్రపటానికి కాసు మహేష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు

## నలంద పాఠశాలలో నులి పురుగుల మందులు పంపిణి



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం నాడు పట్టణంలోని నలంద పాఠశాలలో నులి పురుగుల బారి నుంచి పిల్లలను కాపాడేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నులి పురుగుల ముందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ప్రతి ఒక్కరూ ఆల్బండజోల్ మాత్రలు వేసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు.ఈ మాత్రలు 1 నుంచి 2 ఏండ్ల పిల్లలకు అర మాత్ర పౌడర్ చేసి తాపించాల్సి ఉంటుంది. అలాగే 2 నుంచి 3 ఏండ్లు గల పిల్లలకు ఒక మాత్ర పౌడర్ చేసి తాపించాలి.19 ఏండ్లు నిండిన వారు ఒక మాత్ర వేసుకోవాలి.ఈ కార్యక్రమంలో వైద్య -ఆరోగ్య శాఖ అధికారులు ఎంపి హెచ్ ఈ ఓ హృదయ్ రంజన్,ఎంపి హెచ్ ఓ వెంకటేశ్వర్లు,సిహెచ్ఓ స్వప్న,ఎఎన్ ఎం కుమారి ,ఆశ వర్కర్ తిరుపతమ్మ ,పాఠశాల హెడ్ మాస్టర్ పద్మజ ఓబులరెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ వైస్సార్సీపీ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ జబ్బర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డికి వినతిపత్రం సమర్పించటం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ వైస్సార్సీపీ మైనార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే పవిత్రమైన రంజాన్ మాసం ఉపవాస దినములు ప్రారంభం అవుతున్న సందర్భంగా పట్టణంలోని మసీదుల వద్ద భక్తుల కొరకు త్రాగునీటిని,మరియు మసీదుల చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలు వద్ద పరిశుభ్రంగా ఉంచాలని,వీధి లైట్స్ కూడా ఉండాలి అని మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె.వలి,కౌన్సిలర్ నాయబ్,అబ్దుల్ రహమాన్,బుర్హానుద్దీన్,ఉస్మాన్, మహబూబ్,జాఫర్షైన్, హాశం తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 20న వికలాంగుల అత్యవసర సమావేశం. గుమ్మా రాజయ్య.



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ వికలాంగుల హక్కుల పోరాట సమితి( విహెచ్ పి ఎస్) అత్యవసర సమావేశం ఈ నెల 20 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు గుమ్మా రాజయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో పింఛన్లు,ట్రై సైకిల్స్,బ్యాటరీ ట్రై సైకిల్స్ కొరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.కావున నియోజకవర్గ 5మండలాల ముఖ్య నాయకులు తప్పక హాజరుకావలసిందిగా కోరారు.వివరాలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య 9502053387 నెంబర్ ను సంప్రదించవలసిందిగా తెలిపారు.

## జి.మాడుగుల వద్ద జాతీయ రహదారి పనుల్లో విషాదం

ట్రాలీ బోల్తా, సహాయకుడు మృతి.



**జి.మాడుగుల, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల మండలం వంజరి పంచాయతీ పరిధిలోని ములక్కయపుట్టు గ్రామ సమీపంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పనుల్లో భాగంగా ట్రాలీ అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా, డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వాహనం అకస్మాత్తుగా అదుపు తప్పడంతో ప్రమాదాన్ని గమనించిన సహాయకుడు ముందుగా వాహనం నుంచి కిందకు దూకేందుకు ప్రయత్నించాడు. అయితే అదే సమయంలో బోల్తా పడిన ట్రాలీ వెనుక భాగం అతడిని బలంగా ఢీకొట్టింది. దీంతో సంతోష్ శర్మ అనే సహాయకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కావడంతో అతడిని సమీప ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. జాతీయ రహదారి పనుల సమయంలో భద్రతా చర్యలు సక్రమంగా పాటించకపోవడమే ఇటువంటి ప్రమాదాలకు కారణమవుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్థుల ఎదుగుదలకు క్రీడలు దోహదపడతాయి - ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు





**చిలకలూరిపేట ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో ఉన్న ఈతరం హై స్కూల్ నందు గత మూడు రోజులుగా జరుగుతున్న క్రీడా పోటీలు నేడు ముగిశాయి చివరి రోజు పోటీల ముగింపు వేడుకలకు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో అరవింద బాబు మాట్లాడారు. విద్యాభ్యాసం మెరుగుపరచడానికి, శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఉపయుక్తంగా ఉంటాయని ఆయన వివరించారు. క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనే వారు అన్ని విషయాల్లో చురుకుగా ఉంటారన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ప్రతి విద్యార్థి జీవితంలో భాగం కావాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు క్రీడలపై మొగ్గు చూపేలా సరైన అవగాహన కల్పించాలన్నారు. క్రీడల్లో పాల్గొనే వారికి పట్టుదల, ఏకాగ్రత, లక్ష్య సాధన, మానసిక ధైర్యం వంటి ఎన్నో మంచి లక్షణాలు సొంతమవుతాయని వివరించారు. తన స్వగ్రామైన సాతులూరులో 1300 పై చిలుకు విద్యార్థులు కలిగిన విద్యాసంస్థ ఉండడం ఎంతో గర్వకారణమని, 30 సంవత్సరాల నుండి విద్యాలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి పరిచి, మెరుగైన ఫలితాలు సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. పాఠశాల డైరెక్టర్లు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివ రామ కృష్ణ ప్రసాద్ (బాబు మాష్టారు) ల కృషి, పట్టుదల రాజీ లేనివని వారిని అభినందించారు. ఇదిలా ఉండగా మూడో రోజు క్రీడలను చిలకలూరిపేట గ్రామీణ సిఐ బి. సుబ్బనాయుడు ప్రారంభించారు. కొద్దిసేపు ప్రాంగణంలో గడిపి పలు క్రీడలను తిలకించారు. ఎమ్మెల్యే అరవింద బాబును, సిఐ సుబ్బనాయుడు లను పాఠశాల యాజమాన్యం దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివ రామ కృష్ణ ప్రసాద్ (బాబు మాష్టారు), అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ఐటిడిఏ డీడీ పరిమళ.

**ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** పదవ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పాడేరు ఐటిడిఏ డీడీ పరిమళ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, వసతుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో నిర్దేశిత మెను తప్పనిసరిగా పాటించాలని, లివింగ్ రూమ్స్‌ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, అవసరమైనప్పుడు తక్షణ వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశీలనలో భాగంగా స్టోర్ రూమ్, వంటగది, విద్యార్థుల లివింగ్ రూమ్స్, టాయిలెట్లు, బాత్రూంలు తనిఖీ చేసి, పరిశుభ్రత, నిర్వహణపై తగిన సూచనలు చేశారు. అలాగే మినిగురుకులంను కూడా సందర్శించి వసతుల స్థితిగతులపై మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎటిడబ్ల్యువో నాగ శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి,జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో ఎంపీడీవో ఏ. రాజు





**ఆలమూరు, ఫిబ్రవరి 17(అఖండ భూమి న్యూస్):**ఆరోగ్యవంతమైన బాల్యమే దేశానికి బలం. పిల్లల పెరుగుదలకు ఆటంకంగా మారే నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని ఆలమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఏ. రాజు అన్నారు. మంగళవారం కొత్తూరు హైస్కూల్‌లో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ అప్పాజీ మాట్లాడుతూ పాఠశాల వయస్సు పిల్లల్లో రక్తహీనతను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగకరమని, ప్రతి విద్యార్థి తప్పకుండా ఈ మాత్రలు తీసుకునేలా ఉపాధ్యాయులు జాగ్రత్త వహించాలని సూచించారు. వైద్యులు సాయి కిషోర్, భాగ్యశ్రీలు నులిపురుగుల వల్ల పిల్లలకు రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక బలహీనత వంటి సమస్యలు కలుగుతాయని వివరించి, 1 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ వయస్సును బట్టి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే నులిపురుగుల నివారణకు భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం, గోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించడం, శుభ్రమైన తాగునీరు వినియోగించడం, పండ్లు కూరగాయలు శుభ్రంగా కడగడం, ఆహారంపై మూతలు పెట్టడం, బయట తిరిగేటప్పుడు చెప్పులు ధరించడం, బహిరంగ మల విసర్జన మానుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కొనకాల రవి కిరణ్



**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: చెరుకుపల్లి, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** సోమవారం గోవాడ తిరునాళ్లకు వెళ్లొస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కామినేని అచ్చయ్య మృతదేహాన్ని మంగళవారం స్థానిక టిడిపి నాయకులు కొనకాల రవి కిరణ్. సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి అండగా ఉంటానని 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉప్పాల సాంబశివరావు ,కాటూరి నాగేశ్వరరావు, మోర్ల సీతారామయ్య, పేరం శంకర్, గ్రామస్తులు, స్నేహితులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నులి పురుగుల రహిత సమాజంతోనే పిల్లల ఆరోగ్యం-కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్

-3వ వార్డు ఎంపీపీ స్కూల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసిన గోవింద్



**ఏలేశ్వరం ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని 3వ వార్డు ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 3వ వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ గారు ముఖ్య అతిథిగా హాజరై,పాఠశాల విద్యార్థులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలను వేశారు.?ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి, 3 వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ మాట్లాడుతూ పిల్లల్లో వచ్చే రక్తహీనతను నివారించడానికి,వారి శారీరక,మానసిక ఎదుగుదల సక్రమంగా ఉండటానికి నులిపురుగుల నివారణ ఎంతో అవసరమని పేర్కొన్నారు.ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని,ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.?పరిశుభ్రమైన ఆహారం,నీరు తీసుకోవడం ద్వారా నులిపురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ?పాఠశాల ఉపాధ్యాయులు,ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో విద్యార్థులందరికీ మాత్రల పంపిణీ పూర్తి చేశారు.??ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గునుపూడి స్కూల్లో జాతీయ నులు పురుగు దినోత్సవం

డాక్టర్ అనూష



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గునుపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది డాక్టర్ చంద్రశేఖర్ అనూష మంగళవారం జాతీయ నులిపురుగు దినోత్సవ సందర్భంగా గునుపూడి ప్రభుత్వ పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించి పిల్లలకు నులిపురుగు వలన జరిగే అనర్థాలను ఎలా ఎదుర్కోవాలన్న విషయాన్ని వివరించి నులిపురుగు నివారణకు పిల్లలకు మాత్రలు వేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో గునుపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ శ్యామ్ కుమార్ ఎం పి హెచ్ ఓ టి శామ్యూల్ పిహెచ్ఎన్ వెంకటలక్ష్మి ఉపాధ్యాయులు చింతకాయల చంద్రం సబ్బవరపు జగదీష్ పాఠశాల సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాద యానాది (గిరిజన)మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నాగళ్ళ. సురేష్.



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ,ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కావూరు గ్రామంలో వినయాశ్రమం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కామినేని వారి పాలెం ఎస్టీ కుటుంబాలకు చెందిన కోనేటి నాగేష్ ,కోనేటి అంకమ్మ కుటుంబ సభ్యులకు కావూరు గ్రామస్తులు నాగళ్ళ సురేష్ ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, వంట సరుకులు ,కూరగాయలు తో పాటు 5000 రూపాయిలు నగదును ఆయన కుటుంబ సభ్యులుకు అందించారు. అవసరం మేరకు ముందు ముందు తన వంతు సహాయ సహకారాలు తప్పక అందిస్తానని వారికి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గాదె సాంబశివరావు, స్థానిక నాయకులు ఈపూరి దుర్గాప్రసాద్, దాసరి శ్రీను, కామినేని భాస్కరరావు, వేము మోహన్ ,పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూపై పాఠంశెట్టి సూర్యచంద్ర చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించిన జగ్గంపేట మండల టిడిపి నాయకులు

జగ్గంపేట నియోజకవర్గం లో సాగునీటి ప్రాజెక్టులకు 190 కోట్లు, రోడ్లకు 66 కోట్లు నిధులు నీకు కళ్ళు కనబడడం లేదా సూర్యచంద్ర ఖబర్దార్...





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనంలో జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇండిపెండెంట్ అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూపైన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పైన, చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, జగ్గంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోదిరెడ్డి శ్రీనివాస్, జగ్గంపేటటౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి మాట్లాడుతూ పాఠం శెట్టి సూర్యచంద్ర తన స్థాయిని పెంచుకోవడానికి జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూపై అసత్య ఆరోపణలు చేస్తూ పత్రికా సమావేశాలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ 190 కోట్లతో ఇరిగేషన్ ప్రాజెక్టులకు, 100 కోట్లతో నియోజకవర్గంలో రోడ్లు, సిమెంట్ రోడ్లు మౌలిక వసతులకు నిధులు తీసుకొచ్చి తాళ్లూరు ఎత్తిపోతల పథకానికి 52, మల్లవరం ఎత్తిపోతల పథకానికి 130 కోట్లు, మామిడాడలో జ్యోతుల పాపారావు ఎత్తిపోతల పథకంకు 3. 5కోట్లు నిధులు తీసుకురావడం కాకుండా, నాలుగు మండలాల్లో సిమెంట్ రోడ్లు, గ్రామాల లింకు రోడ్లకు 66 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చారని అంతేకాకుండా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు మౌలిక వసతులు కల్పించడం, రెండు కోట్ల రూపాయలతోఆడబిడ్డలకు పెళ్ళికానుక అందించడం 80 లక్షల రూపాయలతో మెగా డీఎస్సీ ఏర్పాటు చేసి 30 మంది ఉపాధ్యాయుల ఉద్యోగాలు కల్పించడం ఇవన్నీ సూర్యచంద్ర కళ్లకు కనపడటం లేద అని వారు ప్రశ్నించారు. ముఖ్యంగా సత్యమేవ జయతి అని జండా కారు కట్టుకుని తిరగడం కాదని సత్యాన్ని మాట్లాడటం నేర్చుకోవాలని అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మరని శివ కేశవుల కు నిత్యం పూజలు చేసే జ్యోతుల నెహ్రూపై అసత్య ఆరోపణలు చేస్తే ఆ దేవుడే నిన్ను శిక్షిస్తాడని వారు అన్నారు. ఇదే సూర్యచంద్ర పవన్ కళ్యాణ్ దేవుడు అంటూ గతంలో ఇంటింటికి తిరిగి టిడిపి జనసేన బిజెపి కుటమిగా ఏర్పడడంతో తనకు సీటు రాదని అప్పటినుంచి కూటమి పార్టీలపై విషం కక్కుతూ కొంతమందితో కుమ్మక్కై గత ఎన్నికల్లో ఎన్నారైల ద్వారా, అప్పటి అధికార పార్టీ ద్వారా కోట్లాది రూపాయల నిధులు సమకూర్చుకుని ఎన్నికల్లో ఏవిధంగా ఖర్చు పెట్టారో మనందరికీ తెలుసు అని వారు అన్నారు. అభివృద్ధి సాధకులు జ్యోతుల నెహ్రూ రాష్ట్రంలో జగ్గంపేట నియోజకవర్గం 11వ స్థానంలో ఏ ప్లస్ గ్రేడ్ తో ముందుకు వెళుతుంటే అది చూడలేని సూర్యచంద్ర ఇక్కడ అభివృద్ధి జరగడం లేదని అవినీతి జరుగుతుందంటూ అసత్య ఆరోపణ చేయడం విడ్డూరం గా ఉందని వారు అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో మూడు రోజుల్లోనే రెండుసార్లు మాట్లాడి గ్రామాల్లో మైక్రో ఫిల్టర్ ద్వారా మంచినీటిని అందించాలని, జాతీయ రహదారులపై ప్రమాదాల లో గాయపడిన వారిని రక్షించడానికి జగ్గంపేటలో ట్రోమా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని ఇవి సూర్యచంద్ర కనపడటం లేదా అని ఆరోపించారు.

## గోకవరం లో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం



**గోకవరం ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం గోకవరం నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జి. కొత్తపల్లి పి. హెచ్. సి వైద్యాధి కారులు డా. తిరన్, డా. నిఖిత పర్యవేక్షణ లో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. సత్యన్నారాయణ సమక్షంలో స్కూల్ కోఆప్షన్ సభ్యులు సి. హెచ్. గోపినాథ్ గుప్తా, మరియు మాజీ ఎమ్.పి.టి.సి. సభ్యులు పులపర్తి బుజ్జి ఆధ్వర్యంలో “జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం “ప్రారంభించ బడినది. ఈ కార్యక్రమం లో ముందుగా స్కూల్స్ నందు మానిటర్స్ లో ఆడియో విజువల్స్ ప్రదర్శించి కార్యక్రమం పట్ల అవగాహన కల్పించారు. తదుపరి హ్యాండ్ వాష్ మీద అవగాహన కల్పించారు. అనంతరం డా. నిఖిత మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ ప్రతీ 6 నెలలకు ఒకసారి ఆల్బండజోల్ మాత్రలు వేసుకొనుటవలన రక్తహీనత లేకుండా నివారించవచ్చునని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు, బుజ్జి,గోపినాథ్ గుప్తా అందరూ విద్యార్థుల కు మాత్రలు అందించారు. ఈ కార్యక్రమం లో అనూష, ప్రభావతి, పవన్, రమణ, శ్రీను ఆశాలు పాల్గొన్నారు.మండలం లో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల ల నందు ఈ కార్యక్రమం జరుగుతుందని వైద్యాధి కారులు తెలిపారు.

## మొర్జంపాడులో ముగిసిన బుగ్గ మల్లేశ్వర స్వామి శివరాత్రి వేడుకలు



**మాచవరం ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మొర్జంపాడు సమీపంలోని శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మండాది హరినాథ్ రామయ్య సోదరుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు సుమారు 20వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మాచవరం ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ హర్షం వ్యక్తం చేశారు అలాగే స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు వివిధ రకాల స్వచ్ఛంద సంస్థలు ఉచిత ప్రసాదాలతో పాటు పులిహోర చక్కర పొంగలి మినరల్ వాటర్ శీతల పానీయాలను ఉచితంగా అందజేశారన్నారు అలాగే దేవస్థాన ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించామన్నారు ఈ వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్క భక్తులకి పేరుపేరునా ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలిపారు చివరి రోజు బుగ్గ మల్లేశ్వర స్వామి భ్రమరాంబ అమ్మవారిని ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించారు గతంలో ఎన్నడూ లేనివిధంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం గొప్ప విశేషం అన్నారు అలాగే గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు స్వామి వారిని దర్శించుకొని అభిషేకాలు నిర్వహించారు .

## ట్రాక్టర్ బోల్తా,బాలుడు మృతి

పాత అన్న సముద్రంలో విషాద ఘటన.



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలోని త్రిపురాంతకం మండలంలోని పాత అన్న సముద్రం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం విషాదకర ఘటన చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన పసుపులేటి వెంకట చంద్రశేఖర్ అనే బాలుడు ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు.స్థానికుల వివరాల మేరకు ఈరోజు మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్ నడుపుతున్న సమయంలో అదుపుతప్పి సమీపంలోని కాలువలోకి బోల్తా పడింది.అనుభవం లేని డ్రైవింగ్ కారణంగా ట్రాక్టర్ ఒరిగిపోయి బాలుడు ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయినట్లు తెలుస్తోంది.తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.ప్రమాదం గమనించిన గ్రామస్తులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్‌ను పైకి లేపి బాలుడిని బయటికి తీయగా అప్పటికే అతను మృతిచెందినట్లు తెలిసింది. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది.ఈ ఘటనతో మృతుడి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.వ్యవసాయ పనుల సమయంలో సరైన జాగ్రత్తలు పాటించాలని,అనుభవం లేని వారు వాహనాలు నడపరాదని అధికారులు సూచిస్తున్నారు.

## ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోలు,వీఆర్ఏలు,సర్వేయర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన

వీఆర్వో సంఘం ప్రెసిడెంట్ ఈపి రాజేష్ ఆధ్వర్యంలో పని భారం తగ్గించాలంటూ నిరసన



**ప్రత్తిపాడు, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట అమరావతి జేఏసి రాష్ట్ర సంఘం పిలుపు మేరకు వీఆర్వోల మండల ప్రెసిడెంట్ ఈపి రాజేష్,వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ,కార్యదర్శి వేమగిరి గుర్రాజు,ట్రెజరర్ పద్మినిల ఆధ్వర్యంలో వీఆర్వోలు,విఆర్ఏలు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి తమ సమస్యలను వెంటనే పరిష్కారించాలని నినాదాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఈపి రాజేష్ మాట్లాడుతూ వీఆర్వో,వీఆర్ఏ,సర్వేయర్ల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.వీఆర్వో,వీఆర్ఏ,సర్వేయర్లకు డిడిఓగా స్థానిక ఎమ్మార్వోని నియమించాలని కోరారు.పలు మండల ఉన్నతాధికారుల పని భారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన చెందారు.మేము ఉన్నతాధికారుల సూచనలు తప్పక పాటిస్తామని తెలిపారు.పనికి మేము వ్యతిరేకం కాదని,మాకు పని నిర్దేశించేది ఒక్కరే అయి ఉండాలని వారన్నారు.అమరావతి జాయింట్ కమిటీ పిలుపు మేరకు మూడు రోజుల పాటు ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు.మా న్యాయమైన సమస్యను పరిష్కరించని ఎడల మార్చి ఒకటవ తేదీ నుండి మా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఎంతో మంది పని భారంతో బలై పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వోలకు రెవెన్యూ విధులు మాత్రమే అప్పగిస్తే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించగలమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వీఆర్వోలు, వీఆర్ఏలు,రెవెన్యూ సిబ్బంది పాల్గొని నిరసన తెలియజేశారు.

## ఈ నెల 20న వికలాంగుల అత్యవసర సమావేశం. గుమ్మా రాజయ్య



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ వికలాంగుల హక్కుల పోరాట సమితి( విహెచ్ పి ఎస్) అత్యవసర సమావేశం ఈ నెల 20 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు గుమ్మా రాజయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో పింఛన్లు,ట్రై సైకిల్స్,బ్యాటరీ ట్రై సైకిల్స్ కొరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.కావున నియోజకవర్గ 5మండలాల ముఖ్య నాయకులు తప్పక హాజరుకావలసిందిగా కోరారు.వివరాలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య 9502053387 నెంబర్ ను సంప్రదించవలసిందిగా తెలిపారు.

## అంగరంగ వైభవంగా రథోత్సవ సంబరాలు



**త్రిపురాంతకం ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** పసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ త్రిపురాంతకేశ్వర మరియు శ్రీబాలా త్రిపుర సుందరీ దేవి రథోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరీక్షణ బాబు అతిథిగా పాల్గొన్నారు ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు ఆలయ అర్చకులు ధూపాటి విశ్వ నారాయణ శర్మ త్రిపురాంతకేశ్వర ఆలయం నుండి ఉత్సవ విగ్రహాలను రథం మీదకు తరలించి పూజలు నిర్వహించి భక్తులు ఆ యొక్కరథాన్ని ముందుకు లాగారు త్రిపురాంతకం మండలంలోని అన్ని గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిక హాజరై రథోత్సవ వేడుకలు రథ కదలికలు చూసి భక్తులు తిలకించారు ఆలయ సమీపాన సామాజిక వర్గాలుగా అన్నదాన సత్రాలలో వచ్చినభక్తులకు భోజనాలు నిర్వహించారు ఆలయ సమీపన కోలాటాలు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఆలయ ఈవో డి అనిల్ కుమార్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## జాతీయ నులిపురుగుల కార్యక్రమం



**పత్తికొండ ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** జాతీయ నులిపురుగుల కార్య క్రమంలో భాగంగా స్థానిక పత్తికొండ జ డ్పీ హైస్కూల్ బాలురు హైస్కూల్ నం దు మంగళవారం ఏర్పాటు చేసిన ప్రోగ్రా మ్ నందు పత్తికొండ డివిజన్ ఆర్డీవో డా క్టర్ భరత్ నాయక్ ,జిల్లా నోడల్ ఆఫీ సర్ మల్లికార్జున్ రెడ్డి పత్తికొండ డివిజన్ డిప్యూటీ రఘురాం రెడ్డి,మెడికల్ ఆఫీ సర్ సుజాత మేయర్ గ్రామపంచాయతీ ర్పంచ్ కొమ్ము, పత్తికొండ ఐసిడిఎస్ సిడి పిఓ లలితమ్మ,ఇతర మెడికల్ ఆఫీసర్లు పిఎస్ సి పత్తికొండ వైద్య సిబ్బంది మరి యు స్థానిక హైస్కూల్ హెచ్ఎం,టీచర్స్ అందరూ పాల్గొని మధ్యాహ్నం భోజన విరామం తర్వాత పిల్లలకు ఆల్బెండజో ల్ టాబ్లెట్లు ఇవ్వడం జరిగిందని అంత కుముందు దీని ప్రాధాన్యత,టాబ్లెట్ల గు రించి పిల్లలకు,ఆర్డిఓ మరియు నోడల్ ఆఫీసర్ డిప్యూటీ డిఎంహెచ్ఓలు పా ల్గొని వారు మాట్లాడుతూ ఇందులో జీ రో నుండి 19 సంవత్సరాల పిల్లలు అం దరికీ దేశవ్యాప్తంగా జరుగుతుందని అందులో భాగంగా ఇక్కడ ఏర్పాటు చే యడం జరిగిందని పిల్లలందరూ ఈ టా బ్లెట్లను నమిలి మింగి తర్వాత వాటర్ తాగాలని వారు తెలియజేశారు అదేవి ధంగా ఈ కార్యక్రమము అన్ని స్కూళ్ల యందు కాలేజీల యందు అంగనవాడి సెంటర్ నందు జరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు బడి బ యట ఉన్న పిల్లలకు ఈనెల 20వ తేదీ టాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుందని వా రు తెలియజేశారు మొత్తం మండలంలో 26450 టాబ్లెట్లు ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సాయి బాబా ప్రకాష్ వరలక్ష్మి గంగరత్నమ్మ మ రియు ఏఎన్ఎంలు ఆశాలో పాల్గొన్నట్లు వారు తెలియజేశారు

## ముడివేముల జి ఉమ్మడివరం గ్రామాలలో పొలం పిలుస్తుంది







**త్రిపురాంతకం ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జి. ఉమ్మడివరం మరియు ముడివేముల గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 20 వ తారీకు పంట నమోదు కు చివరి తేదీ అని తెలిపారు కావున రైతులు అందరు రబీ సీజన్ లో పంటనమోదు చేయించుకోవాలి ని తెలిపారు ఈ సారి రైతులే ఏపీ ఏఐ ఎం ఎస్ 2.0 యాప్ ను ప్లే స్టోర్ నందు డౌన్లోడ్ చేసుకొని రైతు లాగిన్ లో లాగిన్ అయ్యి రైతులే స్వయంగా పంట నమోదు చేసుకోవాలి అని సూచించారు మరియు రైతులందరు కూడా రైతు ఐడి, (భూ ఆధార్ ) తప్పకుండా చేయించుకోవాలని తెలిపారు.సంక్షేమ పథకాల జీవనాడి -రైతు ఐడి, అని తెలియచేసారు, అదే విధంగా గ్రామంలోని వరి, మొక్కజొన్న, మినుములు పంటలను సందర్శించి, పంటలోని తెగుళ్లు, పురుగులు వాటి ప్రభావం పై ఎటువంటి చర్యలు, జాగర్తలు తీసుకోవాలో రైతులకు తెలియచేసారు.అదే విధముగా వరిలో కాండం తోలుచు పురుగు ఉధృతి కనిపించంచటం జరిగింది, కాండం తోలుచు పురుగు నివారణకు 3 జి గుళికలను 10 కేజీలు ఎకరానికి చల్లు కోవాలి అని సూచించరు. ఈ కార్యక్రమం లో రైతులు, గ్రామం పెద్దలు అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## మండల పరిధిలోని స్వర్ణ గ్రామ సిబ్బంది. అధికారులు, విధిగా విధులు నిర్వర్తించాలి.

ఆర్డీవో. రామలక్ష్మి.





( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. **చెరుకుపల్లి ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని అధికారులు, స్వర్ణ గ్రామ సిబ్బంది ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సమయపాలన విధిగా పాటించాలని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. మంగళవారం చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల స్థాయి అధికారులు, స్వర్ణ గ్రామ కార్యాలయాల సిబ్బందితో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా సమయానికి నమోదు కావాలని, హాజరు నమోదులో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఆయా కార్యాలయాల పరిధిలో ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వం నుండి వారికి సకాలంలో సేవలను అందించాలని ఆమె సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వ సేవల పనితీరుపై ప్రజలతో సమీక్ష నిర్వహిస్తుందని ఎక్కడైనా సేవలు లోపం ఏర్పడినా, నిర్లక్ష్యం వహించినా, నిబంధనలు-చట్టాలను అతిక్రమించినా అటువంటి సిబ్బందిపై ప్రభుత్వపరంగా తగిన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందించే ప్రతి పథకాన్ని ప్రజలకు అవగాహన కల్పించి వాటిని వారు సద్వినియోగం చేసుకునే విధంగా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్క శాఖపరమైన సిబ్బందిపై ఉందని ఆమె గుర్తు చేశారు. అదేవిధంగా రానున్న వేసవికాలం దృష్ట్యా మండలంలో మంచినీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. శిస్తు వసూళ్ల లక్ష్యాలను కూడా త్వరగా సాధించాలని తెలిపారు. సమావేశంలో డిడిఓ పద్మావతి ,మండల ప్రత్యేక అధికారిని మాధవి, తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, యువ పి ఆర్ డి శ్రీనివాసన్, ఎస్సై అనిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, స్వర్ణ గ్రామ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న బిక్షమయ్య



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 17. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో గల శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేకు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర్ చేసిన కృషిని వివరించారు. అనంతరం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. విజయం సాధించిన పేరబోయిన సత్యనారాయణను శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు మిట్ట వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన వెంకటయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమే

ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి..



**ఆలేరు ఫిబ్రవరి 17. (అఖండభూమి న్యూస్):** రాజకీయాలలో ప్రతి ఒక్కరికి గెలుపు ఓటములు సహజమని ఆలేరు మాజీ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసిన 2, 5, 6, 7, 8, 9, 10, 11, 12వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి స్వల్ప ఓట్ల మెజారిటీతో ఓడిన అభ్యర్థులను పరామర్శించిన ఆమె మాట్లాడుతూ ఓటములు విజయానికి సోపానాలుగా మలుచుకోవాలని సూచించారు. ఓటమితో నిరుత్సాహపడకుండా తిరిగి ప్రజాక్షేత్రంలో నిలబడి, ప్రజల హృదయాలను గెలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు....

## ఎమ్మెల్సీ దండే విఠల్ నాయకత్వంలో కాగజనగర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం




**చింతల మానేపల్లి ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, చింతల మానేపల్లి మండలంలో కాగజ్ నగర్ మున్సిపాలిటీ లో ఎమ్మెల్సీ దండే విట్టల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఎగురావేసి మున్సిపల్ ఛైర్పర్సన్ సహిన్ సుల్తాన ఎన్నికైన సందర్భంగా ఉత్సాహంగా చింతల మానేపల్లి మండల కేంద్రం లో, మండలం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బాణాసంచా పటాకులు, పేల్చి సంబురాలు జరుపుకోవడం జరిగింది.


## ముఖ్యమంత్రిని కలిసిన బీర్ల....



**ఆలేరు ఫిబ్రవరి 17. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సచివాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు మున్సిపాలిటీలలో అత్యధిక మెజార్టీతో కౌన్సిలర్లను గెలిపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డిని కలిసి పలు అంశాలను చర్చించారు. అనంతరం జనగామ మున్సిపాలిటీలో బీర్ల ఐలయ్య ప్రత్యేక బాధ్యతలు అప్పజెప్పిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. గామా మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐలయ్యను అభినందించారు....

## లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ అధికారులు, అర్చకులు





**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి బాలయ్య బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను ఆలయ చైర్మన్ నర్సింహ మూర్తి, ఆలయ అధికారులు, అర్చకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను వివరించి, స్వామివారి సేవలో పాల్గొనాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆహ్వానాన్ని స్వీకరించి, బ్రహ్మోత్సవాల్లో పాల్గొని, స్వామివారి సేవా కార్యక్రమాలలో పాల్గొంటానని తెలిపారు....

## జనగామ, తొర్రూరు మున్సిపల్ చైర్మెన్ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్






**జనగామ ఫిబ్రవరి 17.(అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలమేరకు జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల రంగంలోకి దిగిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల్లో ఎక్స్ అఫీషియో ఓటు వినియోగించుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కోరం సమానంగా ఉండడంతో అధికారులు చిట్టీలతో ఎంపిక పద్ధతి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కడకంచి బాలమణి చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీర్ల ఐలయ్య తనదైన శైలిలో రాజకీయాలు నడిపారని కొనియాడారు. ఇరువర్గాలు పట్టు పట్టడంతో గత కొన్ని రోజులుగా పట్టణంలో నెలకొన్న రాజకీయ అనుచ్చితి, చైర్మన్ ఎంపికతో స్థిరపడడంతో పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వైస్ చైర్మన్ ఎన్నిక జరగకుండా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆందోళన చేయడంతో కాసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కోసం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరు అయిన మొదటి రోజే పూర్తికావడాన్ని పలువురు హర్షిస్తున్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం అందజేసిన ఉపేందర్ రెడ్డి



**ఆలేరు ఫిబ్రవరి 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందిన వెంట్రుక యాదగిరి కుమారుడు మహేష్ ఇటీవల చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ఉపేందర్ నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బియ్యాన్ని, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## త్రిఫ్ట్ పథకం అమలు కోసం నేతన్నల ఎదురుచూపులు



**ఆలేరు ఫిబ్రవరి 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని వందల కుటుంబాలు పవర్లూమ్ పరిశ్రమపై ఆధారపడి జీవనం గడుపుతున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 5వేల మంది కార్మికులు ఈ పరిశ్రమపై ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలలో ఒకటైన నేతన్నలకు పొదుపు పథకం (త్రిఫ్ట్) గతంలో అమలు చేశాయి. రాష్ట్రస్థాయిలో మొదటిసారి ఈ పథకం ప్రారంభించినప్పుడు కార్మికులు 20 నెలలు పూర్తి చేశారు. దురదృష్టవశాత్తు కరుణ వలన 20 నెలలకే పథకాన్ని పూర్తి చేశారు. మరోసారి పవర్లూమ్ కార్మికులకు ఈ పథకం 2025 మే నెలలో ముగించారు. పథకం పూర్తయి 10 నెలలు గరుస్తున్న ప్రభుత్వం ఇప్పటివరకు ఆ పథకాన్ని పునప్రారంభించలేదు. ఎనిమిది శాతం కార్మికుడు ఆర్డీవోను తమ ఖాతాలలో జమ చేస్తే, ఆర్డి టు ఖాతాలలో ప్రభుత్వం ఎనిమిది శాతం జమ చేస్తుంది. పవర్లూమ్ కార్మికులకు ఉన్న ఒకే ఒక పథకాన్ని వెంటనే పున ప్రారంభించాలని పవర్లూమ్ కార్మికులు కోరుతున్నారు. 2025 ఆగస్టులో జియో ట్యాగింగ్ నంబర్లు ఉన్న పవర్ లోన్ కార్మికుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను జిల్లా చేనేత జోలి శాఖ అధికారులు పూర్తి చేశారు. త్రిఫ్ట్ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని పవర్లూమ్ కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఉద్యమ బిడ్డకు ఘనంగా జన్మదిన వేడుకలు

పరిగిలో నాయకులు, కార్యకర్తల సందడి



**పరిగి, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి, ఉద్యమ బిడ్డగా ప్రసిద్ధి చెందిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను పరిగిలో ఘనంగా నిర్వహించారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడి ప్రత్యేక రాష్ట్రం కలను నిజం చేసిన మహానేతగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు జరిగిన ఉద్యమాల్లో ఆయన చూపిన ధైర్యసాహసాలు, ప్రజల సమస్యల పరిష్కారంలో తీసుకున్న దృఢ నిర్ణయాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. పరిగిలోని కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పాటు అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ఆయన తీసుకున్న చర్యల వల్ల రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రైతే రాజు అన్న నినాదాన్ని కార్యరూపంలో చూపించారని నాయకులు కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం కల్పించేందుకు కృషి చేసిన నాయకుడిగా ఆయన పేరు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ఆయన చూపిన నాయకత్వం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నూతన కౌన్సిలర్లు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా నాయకులు కలిసి ఆయనకు ఆయురారోగ్యాలతో కూడిన దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.

## అండర్-17 క్రికెట్ పోటీల్లో ప్రతిభ చాటిన వెన్నచేడ్ యువకుడు

గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ఘన సన్మానం జిల్లా, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్ష

మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా రంగంలో మరో యువ ప్రతిభ వెలుగులోకి వచ్చింది. జడ్చర్లలో నిర్వహించిన-బాజఖ అండర్-17




**గండీడ్. ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** క్రికెట్ పోటీల్లో వెన్నచేడ్ గ్రామానికి చెందిన కె. దేవేందర్ గౌడ్ అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నాడు. తన ఆటతీరు, పట్టుదలతో జట్టుకు మంచి ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర పోషించిన దేవేందర్ గౌడ్ గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా వెన్నచేడ్ గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య దేవేందర్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. యువ క్రీడాకారుడు భవిష్యత్తులో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడల్లో రాణించడం ద్వారా వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా గ్రామానికి కూడా మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలని సర్పంచ్ పేర్కొన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. దేవేందర్ గౌడ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు. ఈ సన్మాన కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ చెన్నకేశవులు, రామ్ రెడ్డి సాయిలు, శేఖర్, వెంకట్ రెడ్డి, వనపల్లి లక్ష్మయ్య, మన్సూర్, దొడ్డే వెంకట్ పెంటయ్య, ఎల్ఎల్బీ రాము, శంకర్, గడ్డమీది రాఘవేందర్, మచ్చ వెంకటేష్, శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు దేవేందర్ గౌడ్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## షబ్బీర్ ను ఐదు సార్లు ఓడించిన కామారెడ్డి దరిద్రం పోతలేదు

కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ అలీ షబ్బీర్ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఓడించిన ప్రస్తుతం సైతం దరిద్రం పోతలేదని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచానని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ విర్రవీగుతున్నాడాని అన్నారు. ప్రతి సారి నన్ను రెచ్చగొడుతున్నాడని ఆరోపించారు. కొత్త మేకలకు అతని గురించి తెలువదనీ జర జాగ్రత్త అన్నారు. నేను కూడా పాత బాకరనే అని దొంగ సారా , దొంగ కట్టే అమ్ముకొనేటోడు అని గుర్తు చేశారు. మా నాన్న దగ్గర శిష్యరికం చేసిన షబ్బీర్ అలీ 1989 ల ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుండి వీడియోలు ఫోటోలు ఉన్నాయి అని అన్నారు. అప్పుడు నీ ఆస్తి ఎంత ఇప్పుడు నీ ఆస్తి ఎంత అన్నారు. 5 ఫ్లోర్ల బిల్డింగ్లు కట్టాడు, ఫైర్ ఇంజన్ కూడా తిరుగదు. ఈయన నాయకుడా?, దొర నవాబు , షబ్బీర్ అలీ చమత్కారంగా మాట్లాడారు. ఏ వారి దగ్గర ఎంత గోకినవో వాళ్ళకు తెలుసు అని నీకు ఉర్దూ తప్ప తెలుగు రాదు అని అన్నారు. కామారెడ్డికి నీ దరిద్రం పోతలేదు అని గుర్తు చేశారు. కామారెడ్డి లో నిన్ను 5 సార్లు ఓడగొట్టింది అని గుర్తు చేశారు. నీకు దమ్ము ధైర్య ఉంటే ఉంటేరా గుడి, దర్గా, మసీదులో నీ భార్య పిల్లలతో రా , కూర్చొని ప్రజల ముందు చర్చిస్తామని సవాల్ విసిరారు. నేను నా వాళ్ళతో వస్తా, అరోరా కాలేజీ కి గజం మా నాన్న అమ్మితే నేను ఆరా గుండు కొట్టించుకొని, మీసం లేకుండా తిరుగుతా అని సవాల్ విసిరారు. కామారెడ్డి కి పట్టిన శని షబ్బీర్ ఆలీ, ఇంకా ఎన్ని సంవత్సరాలు ఉండి ఏం సాధిస్తావ్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి లో కబ్జాలు చేసినావు. నువ్వు నీ తమ్ముడు అన్నిటికి ఆధారాలు ఉన్నాయి. 26 ఎకరాలు రామారెడ్డి రాడ్ లో 7 ఎకరాలు బెదిరించి రిజిస్ట్రేషన్ చేసుకున్నావ్ అని ఆరోపించారు. దేమే రాజిరెడ్డి, కేఆర్ రాజిరెడ్డి లు కామారెడ్డి లొ ఎంతో సేవ చేశారు. వారిని నిందిస్తావా అని అన్నారు. నాదగ్గర ఎమ్మెల్సీ గా పోటీచేస్తే నా దగ్గర 5 లక్షలు తీసుకున్నావు ఆరోపించారు. నీతో ఉన్న వాళ్ళకు నువ్వు ఏం చేశావు. బయట చెప్పుకో లేక పోతున్నారు. ముఖ్య మంత్రి దగ్గర నీ గురించి చెప్పిన దొంగవని, దొంగ ను పక్కకు పెట్టమని నా పేరు తగ్గుతదని ఎక్కడ ఈ విషయం బయట పడలేదని అన్నారు. నీవల్ల ఒక్క కార్య కర్త బాగు పడ్డాడా చెప్పమను అని అన్నారు. షాబాజ్ ఎవడు నీ పి ఏ నా ఎవడు సీఎంఆర్ఎఫ్ కు డబ్బులు డిమాండ్ చేస్తాడు అని అన్నాడు. షాబాజ్ ఫోన్ పే లిస్ట్ తీస్తే అన్ని తెలుస్తాయి అని గుర్తు చేశారు. దొంగలు అందరూ నీతో నీచుట్టూ ఉన్నారు అని అన్నారు. టిఆర్ఎస్ వాళ్ళు మమ్మల్ని అడగలేదు అంటున్నారు. మీ నాయకులను అడగండి అని గుర్తు చేశారు. వరదలప్పుడు నేను ప్రజలతో ఉన్నాను కండ్లు ఎక్కడ పోయినవి..చూసుకో మీడియాను అడిగి తెలుసుకోవాలన్నారు. ఇందిరా చౌక్ లో ఆమె విగ్రహం పెట్టడానికి 20 లక్షలు వసూలు చేసినావు అని గుర్తు చేశారు. నేను తప్పు చెయ్య నిన్ను చేయ నియ్యను అని అన్నారు. నా దగ్గర తప్పులు లేకుండా అరో పిస్తే విపులు సున్నం చేస్తా అన్నారు. కొట్టడం, రాజకీయం , తిట్టడం రాజకీయం అయితే నేను ఇప్పటినుండి అలానే చేస్తా అన్నారు.అవినీతిపై ఇక యుద్ధం ప్రారంభమైందన్నారు. బీఆర్ఎస్ వాళ్లను అడగలేదు.అంటున్నారు. గోవర్ధన్ ను, ముజీబ్ ను అడగండి. అని గుర్తు చేశారు. ఒక్క అధికారి తప్పు చేసిన, రాజకీయ నాయకులు తప్పు చేసిన క్షమించేది లేదన్నారు. పోలీసులు నా బండి ఆపి తనిఖీ చేస్తారు. నేను ఎమ్మెల్యే నీ కొడుకు రేప్ కేసు బయటకు తీస్తా అన్నారు. దొంగ సారా కేసు తీస్తా అని ఆరోపించారు. నన్ను ప్రజలు విస్మరిస్తారు అనుకుంటే పోటీ కూడా చెయ్య.అంత అభిమానం ఉంది అని అన్నారు. ప్రజలు బిజెపికి 16 మంది కి పట్టం కట్టింద్రు అని అన్నారు. నామీద ప్రెస్ మీట్ లు పెడితే చూస్తా తదుపరి స్పందిస్తానన్నారు. మంచితనం ఉన్న ఏ పార్టీ నాయకుడు అయినా నా సోదరి , అన్నలుగా భావించానని అన్నారు. కామారెడ్డి లో దొంగలు అందరూ ఒక్కటి అయ్యారు తస్మాత్ జాగ్రత్త అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిన దండే విట్టల్.

ఎమ్మెల్సీ దండే విట్టల్ ను, నూతన మున్సిపల్ ఛైర్పర్సన్ సహిన్ సుల్తానా ను శాలువా తో సన్మానించిన

డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ



**కాగజ్‌నగర్ ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా,కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ దండే విట్టల్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ సహీన్ సుల్తానా ను కూడా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఇకపై రానున్న రోజుల్లో కాగజ్ నగర్ మున్సీపాలిటీ ను అభివృద్ధి పథం లో తీర్చి దిద్దాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేము మీకు ఎల్లవేళలా అండగా ఉంటామని సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన మున్సిపల్ వార్డు కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమిష్టిగా పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీనాంబరంలో పర్వవేదిశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రత్యేక పూజలు

భజన పోటీలను తిలకించిన ఎమ్మెల్యే

విద్యార్థుల ప్రతిభకు ఎమ్మెల్యే అభినందనలు

ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ ఐక్యతకు దోహదం: ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి





**జడ్చర్ల, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** జడ్చర్ల మండలంలోని మీనాంబర గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పర్వవేదిశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. తదుపరి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన భజన పోటీలను ఎమ్మెల్యే తిలకించారు. భక్తి భావంతో పాల్గొన్న విద్యార్థులు, యువతను అభినందించి వారి ప్రతిభను ప్రశంసించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, భక్తుల సౌకర్యాల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# అనంత కోటి బ్రహ్మాండ భక్తజన సమూహంలో వైభవంగా స్వామి, అమ్మవార్ల రథోత్సవం

ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు

గట్టి పోలీస్ బందోబస్తుతో ఘనంగా ముగిసిన ఉత్సవం







**కర్నూలు ప్రతినిధి (వెల్దుర్తి), ఫిబ్రవరి 17 (అఖండ భూమి):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం వెల్దుర్తి పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో వెలసిన శ్రీ కామేశ్వర సహిత బ్రహ్మేశ్వర స్వామి వారి వార్షిక రథోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. జిల్లా నలుమూలలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి రథాన్ని లాగుతూ తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సంవత్సరం అమావాస్య ఆలస్యంగా రావడంతో రథోత్సవం కూడా గత సంవత్సరంతో పోలిస్తే ఆలస్యంగా ప్రారంభమై, ఎక్కువ సమయం కొనసాగింది. బ్రహ్మగుండం క్షేత్రం నందు శివనామస్మరణల మధ్య రథం గ్రామ వీధుల గుండా ప్రయాణించగా భక్తులు హారతులు పట్టి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు బొమ్మనా దసరామిరెడ్డి, మాజీ ఎంపీపీ టిడిపి నాయకుడు జ్ఞానేశ్వర్ గౌడ్, సిద్ధనగట్టు వెంకటేశ్వర్లు, రత్నపల్లె ఆనంద్, టిడిపి యువ నాయకుడు జి. సుధాకర్ గౌడ్, బ్రహ్మగుండం ఈవో రామాంజనేయులు, ఇన్‌చార్జి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా బ్రహ్మగుండం క్షేత్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. వెల్దుర్తి సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. భక్తుల అపార విశ్వాసం, నిర్వాహకుల కృషి, పోలీసుల సమన్వయంతో ఈ సంవత్సరం బ్రహ్మేశ్వర స్వామి రథోత్సవం ఘనవిజయంగా నిలిచిందని గ్రామస్తులు తెలిపారు.

# బ్రహ్మగుండం క్షేత్రంలో ప్రత్యేక పూజలు



**వెల్దుర్తి ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్) : బ్రహ్మగుండం క్షేత్రం నందు మంగళవారం కామేశ్వర సహిత బ్రహ్మేశ్వర స్వామి ఆలయం నందు బొమ్మన దశరథ రామ్ రెడ్డి దంపతులతో, అదేవిధంగా బొమ్మన రమాకాంతరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద పండితులచే హోమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో దసరత్ రాంరెడ్డి దంపతులు, రమాకాంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.**

# ప్రజా తీర్పుని గౌరవించలేని రాజకీయం

- ప్రజా విశ్వాసాన్ని దెబ్బతిసినట్లుగా వ్యవహరించిన రాజకీయ నాయకుల తీరు
- కార్పొరేషన్ ఎన్నికల ప్రజా తీర్పు రాజకీయ పార్టీలకు ఆత్మపరిశీలన అవసరమనే సంకేతం
- కూటమి రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తే ప్రజా వ్యతిరేకత తప్పదు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు చదలవాడ సూరి మాట్లాడుతూ...భద్రాద్రి జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల ప్రజా తీర్పుని గౌరవించకుండా పదవి కాంక్షతో పొత్తుల పేరా రంగులు మార్చే రాజకీయాల పై కొత్తగూడెంలో విస్తృత చర్చకు దారి తీశాయి. కార్పొరేషన్ ఎన్నికల విజయం రాజకీయ పార్టీలదా...? లేక ఓట్లు వేసిన ప్రజలదా అనే ప్రశ్న ఇప్పుడు స్థానిక రాజకీయ వర్గాల్లో ప్రధానంగా వినిపిస్తోంది.ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల పై నాయకుల పై పరస్పరం విమర్శించుకున్న నాయకులు నేడు ఫలితాల అనంతరం పదవుల కోసం జతకట్టడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఎన్నికల ముందు ఒకరిని ఒకరు దూసించుకొని ప్రజల మధ్య పార్టీల కార్యకర్తల మధ్య వైరం నూరి పోసి రెచ్చగొట్టి మరి కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేసి నేడు ప్రజలు ఇచ్చిన ప్రజా తీర్పును గౌరవించకుండా పదవుల కోసం రాజకీయ పార్టీలు జత కట్టడం సిగ్గు చేటు అని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు చదలవాడ సూరి అన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రత్యక్షంగా కనబడుతుందని అందుకు ఉదాహరణ కొత్తగూడెం కార్పొరేషన్ లో మొత్తం 60 ఉండగా కాంగ్రెస్ పార్టీ సిపిఎం పార్టీ పొత్తుతో 60 డివిజన్లో పోటీ చేసింది కానీ ప్రజలు కాంగ్రెస్ 22 సిపిఎం ఒకటి మొత్తం 23 కే పరిమితం చేసి 37 స్థానాల్లో ఓడించారని తెలిపారు.సిపిఐ పార్టీ తెలుగుదేశం,దళిత సంఘాల సపోర్టుతో 57 స్థానాల్లో పోటీ చేస్తే ప్రజలు 22 స్థానాలకే పరిమితం చేసి 35 స్థానాల్లో ఓడించి వారి అభిప్రాయాన్ని తెలిపారని అన్నారు.అన్ని పార్టీలకు వ్యతిరేకంగా ఆరు డివిజన్ల లో స్వతంత్రులు గెలవడం జరిగిందని తెలిపారు.రాజకీయ పార్టీలు కలిసి ఉంటే ప్రజలు కలిసి ఉండాలని నాయకులు విడిపోతే కార్యకర్తలు, ప్రజలు కూడా విడిపోవాలి అనే నాయకుల భావానికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పును ఇచ్చిన పరిస్థితుల్లో కొత్తగూడెం ఎన్నికల సమయంలో ఎర్రజెండా ముఖ్య నాయకుడు జిల్లా మంత్రిపై ఘాటైన విమర్శలు చేయడం స్థానిక ప్రజాప్రతినిధి కాంగ్రెస్ పై ఇక యుద్ధమేనని ప్రకటించిన అంశాలపై పరిశీలిస్తూ ఇకనైనా ప్రజా సమస్యలపై పోరాటాలు మొదలైతాయేమోనని ప్రజలు భావించిన నేపథ్యంలో ప్రజలు ఇచ్చిన ఓటు తీర్పుని పక్కన పెట్టి పొత్తులతో పార్టీలు కలిసిపోవడం వలన ప్రజలలో రాజకీయ పార్టీల నేతలపై నమ్మకం కోల్పోతున్నారని అన్నారు. మేయర్ అనే పీఠాన్ని రెండు ముక్కలుగా కోసుకొని చెరోక రెండున్నర సంవత్సరాలు పంచుకోవడం సరైనది కాదన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు రాజకీయ పార్టీలకు ఒక హెచ్చరికగా చూడాలన్నారు.ప్రజల మధ్య విభేదాలు రేకెత్తించి ఎన్నికల తర్వాత అధికార భాగస్వామ్యాల కోసం కలవడం ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రజలు స్థానిక సమస్యల పరిష్కారం కొరకు హామీల అమలు పారదర్శక పాలన కై ప్రజలు సరైన నాయకుడిని కోరుకుంటున్నారని కానీ రాజకీయ సమీకరణలు మాత్రం పదవుల చుట్టూనే తిరుగుతున్నాయని వ్యాఖ్యానించారు.ఎన్నికల ఫలితాలు ఓటర్లు రాజకీయ చాతుర్యాన్ని గమనిస్తున్నారనే సంకేతమని విశ్లేషకులు చెబుతున్నారు.ప్రజా సమస్యలపై స్పష్టమైన కార్యాచరణ చూపకుండా కూటముల రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తే ప్రజా వ్యతిరేకత పెరిగే అవకాశముందని వారు హెచ్చరిస్తున్నారు.ప్రజా తీర్పును గౌరవించడం అంటే కేవలం అధికార పంచాయితీ కాకుండా ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన చేయడమేనని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయని అన్నారు. జరిగిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలుపై రాజకీయ పార్టీలకు ఆత్మపరిశీలన అవసరమనే సంకేతం ఇస్తున్నాయి.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణలో మార్పు చూపాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారని తెలిపారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే తీరుపై కాంగ్రెస్ నిప్పులు..

# ‘వీధి రౌడీలా విమర్శలు చేయడం సరికాదు

నీ బండారం బయటపెడతాం కాంగ్రెస్ నాయకులు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్);** స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వైఖరిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మంగళవారం విరుచుకుపడ్డాయి. మున్సిపాలిటీ చేజారిందన్న ఫ్రస్టేషన్‌లో ఎమ్మెల్యే ఒక సైకోలా ప్రవర్తిస్తున్నారని, ప్రజాప్రతినిధి హోదాను మరచి వీధి రౌడీలా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, డిసిసి మాజీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డిలు అన్నారు. షబ్బీర్ అలీపై ఆరోపణలు చేస్తే సహించం అని హెచ్చరించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. “షబ్బీర్ అలీ కుటుంబ సభ్యులు చట్టబద్ధంగా డబ్బులు చెల్లించి భూములు కొనుగోలు చేశారు తప్ప, ఎవరినీ బెదిరించి కబ్జాలు చేయలేదు అని అన్నారు. షబ్బీర్ అలీ కాలి గోటికి కూడా సరితూగని వ్యక్తివి, నీవు చిల్లర మాటలు మాట్లాడటం మానుకోవాలనీ ,మర్యాద తప్పితే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా అదే స్థాయిలో సమాధానం చెప్తారు” అని హెచ్చరించారు. ఎమ్మెల్యే ‘కబ్జాల’ చిట్టా ఇదే.. ఆధారాలతో సహా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గత చరిత్రను సాక్ష్యాధారాలతో సహా కాంగ్రెస్ నాయకులు ఎండగట్టారు. రిటైర్డ్ ఉద్యోగుల భూమి కబ్జా: తన విద్యాసంస్థ పక్కన ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల భూమిని కబ్జా చేసి ప్రహరీ గోడ కట్టారని, కోర్టు ఆర్డర్లను సైతం లెక్కచేయకుండా 30 వేల గజాల భూమిని బెదిరించి 3 వేల గజాలకు తగ్గించలేదా? అని ప్రశ్నించారు. కర్షక్ విద్యాసంస్థల కుంభకోణం ,రైతుల బిడ్డల కోసం సేకరించిన 260 ఎకరాల భూమిని అరోరా ఇంజనీరింగ్ కాలేజీకి దారదత్తం చేసి, ఆ భూములను బ్యాంకులో కుదవపెట్టి రూ. 7 కోట్లు తీసుకున్నది వాస్తవం కాదా? అని నిలదీశారు. ఫోర్జరీ సంతకాలపై కోర్టు కేసులు ఉన్న విషయం గుర్తు చేశారు. జపాన్ పర్యటన మిస్టరీ: “మూడు నెలల క్రితం జపాన్ పర్యటన వెనుక అసలు కథ ఏంటి? అక్కడ ఏం చేశావో సెకండ్ ఎపిసోడ్‌లో నీ బండారం బయటపెడతాం” అని హెచ్చరించారు.

రోడ్డు నిర్మాణం వెనుక కమీషన్లు: టేక్రియాల్ నుండి లింగాపూర్ 100 ఫీట్ల రోడ్డును ఎమ్మెల్యే కాకముందు అడ్డుకున్న వ్యక్తివి, ఇప్పుడు ముందుండి ఎందుకు వేయిస్తున్నావు? అందులో నీకు ఎంత ముట్టిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

### వరుస మోసాలు – బెదిరింపులు

ఎమ్మెల్యే తన సొంత మిత్రులను, వ్యాపార భాగస్వాములను కూడా వదలలేదని నాయకులు ఆరోపించారు: టీవీ కేబుల్ నెట్వర్క్ పేరుతో పార్టీ నాయకులను నట్టేట ముంచారని.అశోక్ నగర్ కాలనీకి చెందిన ఒక అమాయకుడి ఇంటి కాగితాలు బ్యాంకులో పెట్టి రూ. 20 లక్షల అప్పు చేసి, తీర్చలేక పారిపోయారని అన్నారు. అంతంపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 146లో 1 ఎకరం 12 గుంటల భూమిని ‘రైస్ పుల్లింగ్’ పేరుతో నరసింహారెడ్డి అనే వ్యక్తిని మోసం చేసి కబ్జా చేశారని బాధితులు వాపోతున్నారని తెలిపారు.

### దమ్ముంటే సీఎస్ఐ గ్రౌండ్‌కు రా!

“అధికారులకు నోటితో కాదు చేతితో పని చెప్తా అంటున్నావు. నాపై ప్రెస్ మీట్ పెడితే కొడతా అంటున్నావు.. దమ్ముంటే రా! ఎవరిని కొడతావో, ఎక్కడికి రమ్మంటావో చెప్పు.. మేము సిద్ధం” అంటూ కాంగ్రెస్ శ్రేణులు బహిరంగ సవాల్ విసిరారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోతే ప్రజలే నీ బట్టలు ఊడదీసే రోజు దగ్గరలోనే ఉందని, నిన్ను ఎర్రగడ్డకు తరలించే సమయం ఆసన్నమైందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు అంజద్, మాజీద్, లడ్డు, సిద్ధిక్, కళ్లెం సత్యం, యూనిస్, వాజీద్, అనంతరెడ్డి, గంప ప్రసాద్, జమీల్, విద్యార్థి నాయకులు సందీప్ చందు, తుడుము ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కే. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

కొమ్మిరెడ్డిపల్లిలో గులాబీ జెండా కిందకు పలువురు నాయకులు





**గండీడ్. ఫిబ్రవరి 17 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గ్రామంలో భారీగా పార్టీ చేరికలు జరిగాయి. గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీలను వీడి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా భారత జాతీయ కాంగ్రెస్ మరియు భారతీయ జనతా పార్టీలకు చెందిన ఎముక తిర్పత్తయ్య, జిల్కరి కృష్ణయ్య, మాండువాద వెంకటయ్య, జిల్కరి బాలరాజ్, జిల్కరి నరేష్, రాపు మాసయ్య, అనేమోని రాజు, బీమయ్య తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరి తమ మద్దతు ప్రకటించారు. చేరిన వారిని పార్టీ నాయకులు గులాబీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ జంగళ్ళ బీమయ్య, పార్టీ అధ్యక్షులు బోయిని వెంకట్రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే దొంగల ఆంజనేయులు, ఈడిగి అశోక్ గౌడ్, మొరంబాయి శ్రీనివాస్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, టైలర్ కేశవులు, కోమటి రంగయ్య, ఎర్పుల రాములు, కటికే గిరి తదితర నాయకులు పాల్గొన్నారు. వార్డు సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, ఎర్పుల వెంకట్ రాములు, సారా వెంకట్రాములు, మాల అంజిలయ్యతో పాటు గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీ బలం రోజురోజుకు పెరుగుతుండటం శుభ పరిణామమని నాయకులు పేర్కొన్నారు. చేరిన నాయకులు కూడా ప్రజాసేవలో భాగస్వాములై పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.

## మహిళపై అత్యాచారం చేసి హత్య

నిందితుడికి జీవితఖైదు కోర్టు సంచలన తీర్పు

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, ఫిబ్రవరి 17. అఖండ భూమి న్యూస్ :** మహిళపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన కేసులో నిందితుడికి జీవితఖైదు విధిస్తూ వికారాబాద్ మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడిపై నేరం రుజువవడంతో కఠిన శిక్షలు విధించినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం రాజీ పడదని ఆమె స్పష్టం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులుమామిడి గ్రామం శివారులో 2024లో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై తిమ్మాపురం గ్రామానికి చెందిన మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం పోలీసులు సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలతో మృతురాలు చేవెళ్ళ గ్రామం కు చెందిన ఎర్రోల్ల అనుసుజాగా గుర్తించారు. దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నిందితుడు తలారి బాబు (అలియాస్ అవుసుపల్లి బాబు, 32)గా గుర్తించి అరెస్ట్ చేశారు. సేకరించిన పక్కా సాక్ష్యాధారాలతో కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను సమగ్రంగా పరిశీలించిన న్యాయమూర్తి సిహెచ్ చంద్ర కిషోర్ నిందితుడిపై నేరం రుజువైందని తేల్చారు. దీంతో సెక్షన్ 302 ఐపీసీ కింద జీవితకాల కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించారు. అలాగే సెక్షన్ 201 ఐపీసీ కింద 7 సంవత్సరాల జైలు శిక్ష, రూ.2,000 జరిమానా, సెక్షన్ 404 ఐపీసీ కింద 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలకంగా పనిచేసిన దర్యాప్తు అధికారులు ఏ.అంజనేయులు, టి.శ్రీను, ఏ.నాగరాజు, బి.భీమ్‌కుమార్ (అప్పటి ఇన్‌స్పెక్టర్లు) మరియు ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ కె.రఘుకుమార్‌ను జిల్లా ఎస్పీ అభినందించారు. అలాగే కోర్టులో బలమైన వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దౌస్‌తో పాటు సాక్ష్యాధారాల సమర్పణలో విశేష కృషి చేసిన కోర్టు సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి, నిలబడే వారే నిజమైన కమ్యూనిస్టులు

పదవులను వదిలి మద్దతుకే నిలిచి, నేటికీ కమ్యూనిస్టుల విలువలను చాటి చెప్పిన కౌన్సిలర్....



**జనగామ ఫిబ్రవరి 17. (అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్తో పొత్తు పెట్టుకుని విజయం సాధించిన సిపిఎం మున్సిపల్ కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి గత కొన్ని రోజులుగా సాగిన రాజకీయ సమీకరణలో భాగంగా ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ పొత్తు ధర్మాన్ని పాటిస్తూ, కాంగ్రెస్ పార్టీకి బాసటగా నిలవడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదవుల కోసం పాకులాడే ఈ కాలంలో సైతం కమ్యూనిస్టులు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం గొప్ప విషయంగా అభివర్ణించారు....

## కాంపెల్లి రాజం కౌన్సిలర్ అయిన సందర్భంగా సాయి భోజన్

గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం

ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం

బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహన



**బెల్లంపల్లి ఫిబ్రవరి 17(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికలల్లో భారతీయ రాష్ట్ర సమితి పార్టీ నుండి పోటీ చేసి తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ గా గెలుపు సాధించిన సందర్భంగా మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంపెల్లి రాజం కౌన్సిలర్ ఎ కుటుంబీకులు కాంపెల్లి కవిత బానోత్, సాయిరాజ్ ,స్నేహ,జాన్వి,శారద ల ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు,అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని,గర్భిణీలు,బాలింతలు, రోగులు,అన్నార్తులు,ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు.వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ,బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా “ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం”అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం,సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,సభ్యులు, జేరిపోతుల చంద్రకళ సేవకులు పోతరాజుల తిరుపతి,సిరికొండ నిరోష, రామగుండం సరళ ముక్కెర శ్యామల ఆరెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం,సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532,ఫౌండర్స్ 9959269975,9949041595 సంప్రదించాలని తెలిపారు...

## కూకట్‌పల్లిలో దారుణం



**ఏప్రిల్ 17 (అఖండ భూమి న్యూస్):** యేసుప్రభు మళ్లీ బతికిస్తాడనే నమ్మకంతో శవంతో నాలుగు రోజుల పాటు ఇంట్లో ప్రార్థనలు చేసిన ఓ కుటుంబం. కైకలూరుకు చెందిన ఓ కుటుంబం వివేకానందనగర్ లోని ఓ అపార్ట్‌మెంట్‌లో మూడో అంతస్తులోని అద్దె ఇంట్లో ఉంటోంది. తల్లి శమంతకమణి, ముగ్గురు పిల్లలు జయరాం, శైలజ, సునీతలతో కలిసి నివసిస్తోంది. పిల్లలు ముగ్గురికీ వివాహం కాలేదు. ఇటీవల అనారోగ్యంతో కుమార్తె శైలజ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చి తలుపుకు తాళం వేసుకుని ప్రార్థనలు చేస్తున్నారు. ఆ ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు ఆదివారం సాయంత్రం పోలీసులకు సమాచారం అందించారు. పలు విధాలుగా వారికి నచ్చజెప్పడంతో చివరకు వారి సొంత ఊరికి అంబులెన్స్‌లో మృతదేహాన్ని తరలించారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559